RNI : TGTEL/25/A4284

# మన నేషనలిస్ట్ వాయిస్

తెలుగు దిన పత్రిక

www.mananationalistvoice.com epaper.mananationalistvoice.com



రిపోర్టర్లు కావలెను

మన నేషనలిస్ట్ వాయిస్ తెలుగు దిన పత్రిక

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 104 | మంగళవారం 10 - మార్చి - 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ట, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం




# అత్యున్నతంగా యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ

### ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు

### ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ

### క్రీడాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి9(మన నేషనలిస్ట్ వాయిస్ )

అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్యలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. వర్సిటీ నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అన్ని సదుపాయాలతో స్పోర్ట్స్ వర్సిటీ నిర్మాణాలు ఉండాలి. ఒలింపిక్స్, కామన్వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఒలింపిక్స్‌లో తెలంగాణ క్రీడాకారులు సత్తా చాటేలా చర్యలు తీసుకోవాలి. కోట్ల విజయభాస్కర్‌రెడ్డి స్టేడియాన్ని ఆధునికీకరించాలి. అదేవిధంగా గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాశాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పనపై అధికారులతో చర్చించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాల కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతోపాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం అన్నారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడం తో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను పరిశీలించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేసారు. ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి సూచించారు.

## తాగునీటి సమస్య రాకుండా

# కలిసికట్టుగా కృషి చేద్దాం


- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంలో నంబర్ వన్ గా నిలవాలి.. - గ్రామాల స్వరూపాన్ని మారుద్దాం..




## గిరిజన ఉత్పత్తులకు

# మద్దతు ధరలు

- కేంద్రంతో గిరిజన కార్పోరేషన్ ఒప్పందం



న్యూఢిల్లీ,మార్చి9(మన నేషనలిస్ట్ వాయిస్ )

తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన రైతులు సేకరించిన మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ కి కనీస మద్దతు ధర అందించడానికి భారత ప్రభుత్వం, తెలంగాణ గిరిజన్ కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్-చైర్మన్ / మేనేజింగ్ డైరెక్టర్ సబ్యసాచి ఘోష్, న్యూఢిల్లీలోని ట్రైఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం. రాజమురుగన్, ఎంఓయూపై సంతకం చేశారు. నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి కేంద్ర స్థాయిలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది, గిరిజన సంక్షేమ శాఖ కింద ఉన్న తెలంగాణ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్ రాష్ట్ర స్థాయిలో అమలు సంస్థగా పనిచేస్తుంది. అవగాహన ఒప్పందంపై సంతకం చేయడంతో, చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఒక కార్యక్రమం నెరవేరింది. ప్రధానంగా చిన్న అటవీ ఉత్పత్తుల సేకరణపై ఆధారపడిన గిరిజన రైతులు కనీస మద్దతు ధర ఏర్పాటు ద్వారా గణనీయంగా ప్రయోజనం పొందుతారు. ౼ూష్ట్రంలోని ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీల అధికార పరిధిలో అవసరమైన గోడౌన్లు మరియు హాత్ బజార్‌ల నిర్మాణానికి మద్దతు ఇస్తుంది .

## కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందే

## దక్షిణమధ్య రైల్వే జిఎంకు బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్,మార్చి9(మన నేషనలిస్ట్ వాయిస్ )

బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీ బొయినపల్లి వినోద్‌కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌బాబు సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సోమవారం భేటీ అయ్యారు. కాజీపేట రైల్వే డివిజన్ తో పాటు స్థానికులే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ కావాలని 40 ఏళ్ల నుంచి డిమాండ్ ఉందని, స్థానిక నాయకులు ఈ ప్రాంత రైతులతో మాట్లాడి తక్కువ ధరతో భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని వివరించారు. అయితే ఫ్యాక్టరీలో స్థానికులకు కాకుండా ప్రైవేట్ వారిచే పనులు చేస్తున్నట్టు జీఎం పేర్కొన్నారని, స్థానికులకు అవకాశమివ్వాలని కోరినట్లు వారు వెల్లడించారు.

# క్రషర్ నాదని లా అంటారు

- ఏ కుక్కను ఏ గొలుసుతో కట్టేయాలో తెలుసు
- బిఆర్ఎస్ నేతల విమర్శలపై పొంగులేటి ఆగ్రహం



హైదరాబాద్,మార్చి 9(మన నేషనలిస్ట్ వాయిస్ )

తనపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. సోమవారం హైదరాబాద్‌లో తనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలపై ఆయన సీరియస్ అయ్యారు. అవుటర్ రింగ్ రోడ్డు పక్కన సంబంధం లేని క్రషర్ నాదని పిచ్చి కుక్కలు చాలా మొరుగుతున్నాయన్నారు. ఏ కుక్కను ఏ గొలుసుతో కట్టేయాలో తనకు తెలుసునని చెప్పారు. ఆ క్వారీ నాదని చిల్లర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తనకు క్రషర్ నడిపే ఓపిక లేదు.. అది తన క్రషర్ కాదని కుండబద్దలు కొట్టారు. బీఆర్ఎస్ నేతలు చెబుతున్నది తిరుమల క్రషర్ అని చెప్పారు. వేస్ట్ క్రష్ చేసి సప్లై చేసే లైసెన్స్ వారికి ఉందని పేర్కొన్నారు. ఆ క్రషర్ కంపెనీ తమ కంటైనర్ తీసుకు వెళ్ళిందన్నారు. దానిపై ఉన్న పేరు వారు తొలగించినట్లు ఉన్నారని వివరించారు.

## పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

ఖమ్మం బ్యూరో మన నేషనలిస్ట్ వాయిస్ మార్చి 09

వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితులకు ఇళ్ళ స్థలాలు ఇందిరమ్మ ఇళ్ళు సీఎం రేవంత్ రెడ్డి తో మంత్రి తుమ్మల సమావేశం వెలుగుమట్ల అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని మంత్రి తుమ్మల విజ్ఞప్తి.సానుకూలంగా స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి .సీఎం రేవంత్ మంత్రి తుమ్మల పై నిర్వాసితులు హర్షం



## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు

# ఘనంగా వీడ్కోలు

హైదరాబాద్,మార్చి9 (మన నేషనలిస్ట్ వాయిస్ )

మహారాష్ట్ర గవర్నర్ గా బదిలీపై వెళ్తున్న సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ , కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ఘనంగా వీడ్కోలు పలికింది. బేగంపేట ఎయిర్ పోర్ట్ లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రాహుల్ బొజ్జ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాను అందజేసి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కరచాలనం చేసి ఆత్మీయంగా పలకరించారు.





## రైతుబంధు పథకం బంద్...

# రాహుల్ బంద్ స్టార్

- సిఎం రేవంత్‌పై కెటిఆర్ వ్యంగ్యాస్త్రాలు

రాజన్నసిరిసిల్ల,మార్చి9(మన నేషనలిస్ట్ వాయిస్ )

రాష్ట్రంలో రైతు బంధు పథకాన్ని బంద్ చేసి.. కొత్తగా రాహుల్ బంధు పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ తీసుకు వచ్చారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యంగ్యంగా అన్నారు.


మిగతా 3లో...

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై

## బండి సంజయ్

# విమర్శలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న సంజయ్
- పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని మండిపాటు





## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు: ప్రభుత్వానికి కవిత

# వార్నింగ్

- ఖమ్మం వెలుగుమట్ల నిర్వాసితులను పరామర్శించిన కవిత
- టూరిస్ట్‌గా రాలేదు, సమస్య పరిష్కారమయ్యేవరకూ పోరాడతానని వెల్లడి
- కూల్చిన చోటే ఇళ్లు కట్టివ్వాలని ప్రభుత్వానికి డిమాండ్
- పేదల పక్షాన నిలబడి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని స్పష్టీకరణ

ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు.

మిగతా 3లో...

# తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం

మొదటిపేజీ తరువాయి

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంలో నంబర్ వన్ గా నిలవాలి..

గ్రామాల స్వరూపాన్ని మారుద్దాం..

ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..

ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలి..

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి..

పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపని గ్రామాలకు ఎంత పెద్ద పనైనా చేసి పెడతా..

ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలి..

ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయండి..

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండలాల స్థాయి సమావేశాల్లో మంత్రి అధికారులకు ఆదేశాలు..

చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో సమావేశాలు..

ప్రగతి ప్రణాళికను సమిష్టి కృషితో సక్సెస్ చేస్తాం..

గ్రామాల్లో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి..

కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్ బ్యూరో (మన నేషనలిస్ట్ వాయిస్ )**







ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి సైదాపూర్ మండలాలను నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, ఆర్డీవో కే మహేశ్వర్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్ జిల్లా వైద్యాధికారి వెంకట రమణ సంక్షేమ అధికారి సరస్వతి హౌసింగ్ పిడి శ్రీనివాస్ స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల జిల్లా మండల స్థాయి అధికారులు సర్పంచులు కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.


# శాఖల వారీగా ప్రజావాణి దరఖాస్తుల సమీక్ష

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

ప్రజావాణికి 352 దరఖాస్తులు

**కరీంనగర్ ( మన నేషనలిస్ట్ వాయిస్ )**

ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# మా హైస్కూలు ఆవరణ చుట్టూ ప్రహరీ గోడ నిర్మించండి

**గంపలగూడెం, (మన నేషనలిస్ట్ వాయిస్ )**

ఎన్టీఆర్ జిల్లా, గంపలగూడెం మండలం, నెమలి గ్రామంలో సుమారు 55 సంవత్సరాల క్రితం సుమారు 5 ఎకరాల స్థలములో నిర్మించబడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చుట్టూ ప్రహరీ గోడ( కంచె) లేకపోవడంతో విద్యార్థులు పలు ఇబ్బందులకు గురి అవుతున్నట్లు స్కూల్ విద్యార్థులు వాపోతున్నారు. ఈ స్కూలు 80 శాతం మంది పేద( ఎస్సీ, బిసి, ఎస్టి) విద్యార్థులు చదువుకోవడానికి ఉపయోగపడు తుంది. ఈ హైస్కూల్ కు చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో స్కూలు ఆవరణకు చుట్టుపక్కల ఉన్న గృహస్తులు పెంట పోగులు వేయడం, బహిర్భూమి( మరుగుదొడ్లగా) కి ఉపయోగించడం జరుగుతుంది. అందువలన సుమారు 200 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. అందువలన ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణ చర్య తీసుకుని ఈ స్కూలు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి విద్యార్థుల కు ఇబ్బంది లేకుండా చేయ వలసిందిగా విద్యార్థులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.





# నూతన తరగతి గదుల నిర్మాణానికి భూమిపూజ

రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీ పాఠశాలలో

స్థానిక కౌన్సిలర్ కే అంకిరెడ్డి

**పటాన్చెరు / ( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

పటాన్ చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కృషితో, నిర్మాణ్ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రామేశ్వరం బండ వీకర్ సెక్షన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో సీ స్ ఆర్ నిధుల ద్వారా నాలుగు నూతన తరగతి గదుల నిర్మాణం మరియు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు గాను భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ భూమిపూజ కార్యక్రమం స్థానిక కౌన్సిలర్ అంతిరెడ్డి చేతుల మీదుగా జరిగింది. కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ డైరెక్టర్ శ్రీ శశిధర్ , శ్రీ సురేష్ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ విఠల్ రెడ్డి , ఉపాధ్యాయులు శ్రీమతి మంజుల , శ్రీమతి సంధ్య పాల్గొన్నారు. అదేవిధంగా మాజీ ఉపసర్పంచ్ శ్రీ నగేష్ , మాజీ వార్డ్ సభ్యులు సాయిలు, లోకేష్, రాములు, సర్దార్ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో కొత్త తరగతి గదుల నిర్మాణం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించబడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.







# రెడ్డి కార్పొరేషన్ కు వెంటనే నిధులు కేటాయించాలి

ఏప్రిల్ లో కరీంనగర్ రెడ్డి బహిరంగ సభ

రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి

**కరీంనగర్ ( మన నేషనలిస్ట్ వాయిస్ )**



పేద రెడ్డి యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు . ఈ మేరకు తిరుపతి రెడ్డి మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులలో కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే ఎప్రిల్ నెల చివరి వారంలో కరీంనగర్ లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల రణ భేరి పేర బహిరంగ సభ నిర్వహిస్తామని, ప్రభుత్వానికి తమ శక్తి చాటి చెప్తామన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం లోకి వచ్చిన వెంటనే రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి రూ.2000 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన కోరారు. కార్పొరేషన్ పై ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్ నిధుల సాధన లక్ష్యంగా ఏప్రిల్ మాసంలో భారీ బహిరంగ సభకు సన్నద్ధం మవుతున్నట్లు తెలిపారు .

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**చిట్యాల మార్చి 9 (మన నేషనలిస్ట్ వాయిస్ ) న్యూస్**

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సమగ్ర శిక్ష ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మూడు దశల పోరాటంలో భాగంగా పాఠశాల స్థాయిలో మధ్యాహ్న భోజన సమయంలో చిట్యాల కేజీబీవీ లో నల్ల బ్యాడ్జీలతో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పెద్దపల్లి యోగానంద చారి మాట్లాడుతూ ఉద్యోగులకు చెల్లించవలసిన 29 రోజుల సమ్మె కాలపు వేతనం వెంటనే చెల్లించాలని ,మినిమం టైమ్ స్కేలు తో ఆ పోస్ట్ కి సంబంధించిన వేతనం చెల్లించాలని ఇతర సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . అలాగే 16వ తేదీన నిర్వహించు జిల్లా మరియు డివిజన్ స్థాయి నిరసన ప్రదర్శనలు మరియు 20 తేదిన నిర్వహించు చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉద్యోగులంతా పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.ఇందులో కేజీబీవీ ఎస్ ఓ సుమలత మరియు ఉపాధ్యాయ బృందం, సమగ్ర శిక్ష ఉద్యోగులు మరియు టీఎస్ యుటిఎఫ్ సంఘ నాయకులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించి సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఆదిలాబాద్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డి.**

**-వి వో భవన నిర్మాణానికి సర్పంచ్ తో కలిసి భూమి పూజ.**





జన్నారం 9 మార్చి (మన నేషనలిస్ట్ వాయిస్ )

గత ప్రభుత్వంలో ఏళ్లు గడిచిన నేటికీ సమస్యలు పరిష్కారం కాలేదని,కాంగ్రెస్ ప్రభుత్వంలో మాత్రం సమస్యలు పరిష్కరించి ఉద్యోగులతో పాటు కార్మికులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని యువజన కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు సామ రూపేష్ రెడ్డిఅన్నారు.సోమవారం డి ఆర్ డి ఏ అనుబంధంగా ఉండే వివో భవన నిర్మాణ కోసం సదల్ పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ మార్సుకోల మంగేష్ తో కలిసిభూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా సామ రూపేష్ రెడ్డి మాట్లాడుతూలి గత ప్రభుత్వంలో వివోలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో అప్పటి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సెక్టార్లలో పని చేసేటటువంటి ఉద్యోగులకు కూడా కనీస సౌకర్యాలు కల్పించాలనే సదుద్దేశంతో వివో ఉద్యోగుల భవన నిర్మాణం కోసం ముందుకు వచ్చిందని అన్నారు.ఇందులో భాగంగా 10 లక్షల రూపాయలతో చేపట్టే భవన నిర్మాణానికిభూమి పూజ చేసే పనులు ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోడప వాగు,శ్యామ్ రావు పటేల్,టేకం లచ్చు,మడవి అనుసుయబాయి,ఆనందరావు,మాడవి పూలబాయి తదితరులు ఉన్నారు.

# ఆదివాసీల భూముల జోలికి వస్తే తిరుగుబాటు తప్పదు.

**-కోయపోచ గుడెం ఆదివాసీలకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలి.**

**-పోడు భూములకు హక్కు పత్రాలు రాకుండా అడ్డు కుంటున్న అటవీశాఖ అధికారులు.**

**-ఆదివాసీలకు నోటీసులిచ్చి విషయం తెలిసిన వెంటనే గ్రామానికి వచ్చిన వ్యవసాయ కార్మిక సంఘం,రైతు సంఘం, సీఐటీయూ నాయకులు.**

**-జరిగిన విషయం పై ఆదివాసీలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న నాయకులు.**

జన్నారం మార్చి 9

(మన నేషనలిస్ట్ వాయిస్ )

దండేపల్లి మండలం మాకులపేట గ్రామపంచాయతీ పరిధిలోని కోయపోచగూడెం ఆదివాసీలు 2003 నుంచి పోడు భూములు సాగు చేసుకోవడం జరుగుతుంది. వీరికి భూమి రాకుండా చెయ్యడం కోసం ఫారెస్ట్ శాఖ అధికారులు,ప్రభుత్వాలు అనేక దఫాలుగా దమనకాండకు పాల్పడ్డారు.అనేకమంది పైన అక్రమ కేసులు పెట్టి బంధించడం జరిగింది. ఆయి న ఆదివాసీలు తమ భూమిని కాపాడుకోవడం కోసం 25 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తూనే వస్తున్నారు. 2005 అటవీ హక్కుల చట్టం ప్రకారంగా వీరు భూములకు హక్కు పత్రాలు ఇవ్వవలసి ఉన్నప్పటికీ గత,ప్రస్తుత ప్రభుత్వాలు,ఫారెస్ట్ శాఖ అధికారులు హక్కు పత్రాలు ఇవ్వలేదు. ఈ రోజు భూములు ఖాళీ చేయాలని లేదంటే



భూమికి సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలు,హక్కు పత్రాలు చూపించాలని,లేదంటే శ్రీకేసులు పెట్టడం జరుగుతుందని 52 మంది ఆదివాసులకు నోటీసులు అందజేశారు. హక్కు పత్రాలు,పట్టాలు రాకుండా అడ్డుకున్న ప్రభుత్వాలు,ఫారెస్ట్ శాఖ అధికారులే నేడు భూమి పేపర్లు చూపెట్టమని అడగడం సిగ్గుచేటు గా ఉందని నాయకుల ఆరోపించారు. సోమవారంఫారెస్ట్ శాఖ అధికారులు ఆదివాసీలకు ఇచ్చిన నోటీసులు రద్దు చేసుకోకపోతే ఆదివాసీలు తమ భూమిని కాపాడుకోవడం కోసం మరో పోరాటానికి సిద్ధమవుతారని ఈ సందర్భంగా ప్రభుత్వాలకు, అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కనికరపు అశోక్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి. బొడెంకీ చందు తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి.కొండగొర్ల లింగన్న జిల్లా ఉపాధ్యక్షులు,అంబటి లక్ష్మణ్ సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు.రమేష్,ఎల్లయ్య తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం, నాయకులు గంధం రాజలింగు, శ్రీనివాస్.గూడెం ఆదివాసీలు పాల్గొన్నారు.

# ఢిల్లీలో మహిళా దినోత్సవ వేడుకలకు మార్లవాయి సర్పంచ్ కనక ప్రతిభకు ఆహ్వానం

జన్నారం9మార్చి (మన నేషనలిస్ట్ వాయిస్ )



రాష్ట్రపతి సమక్షంలో జరిగే కార్యక్రమానికి హాజరు కావాలని కోరుతూకుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, జైనూర్ మండలం, మార్లవాయి గ్రామపంచాయతీ సర్పంచ్ కనక ప్రతిభ కు న్ఢిల్లీలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందింది. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ మార్లవాయి గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దినందుకు ఆమెకు ఈ గౌరవం లభించింది.ఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ మహిళా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలు మార్చి 8 నుండి 11వ తేదీ వరకు జరుగనున్నాయి. మహిళల సాధికారత, సమాన హక్కులు, సామాజిక–ఆర్థిక అభివృద్ధి వంటి అంశాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశంగా నిర్వాహకులు తెలిపారు. మహిళల నాయకత్వాన్ని ప్రోత్సహించడం, సమాజంలో మహిళల పాత్రను గుర్తించి గౌరవించడం కూడా ఈ కార్యక్రమాల ముఖ్య లక్ష్యంగా పేర్కొన్నారు. సర్పంచ్ కనక ప్రతిభ గారి నాయకత్వంలో మార్లవాయి గ్రామపంచాయతీ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో పలు అవార్డులు సాధించింది. అంతేకాకుండా ఉత్తమ గ్రామపంచాయతీగా గుర్తింపు పొందడంతో పాటు ఐఎస్ఓ సర్టిఫికేట్ కూడా పొందింది. ప్రస్తుతం రెండోసారి సర్పంచ్‌గా కొనసాగుతూ ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్నారు.ఈ మహిళా దినోత్సవ కార్యక్రమానికి భారత రాష్ట్రపతి ఐతీశీబజూఖుఎఱ వీబతీఎబ సహా పలువురు ఉన్నత ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొననున్నారు. కార్యక్రమంలో మహిళా సాధికారతపై చర్చలు, ఉత్తమ సేవలు అందించిన మహిళలకు సన్మానాలు, అవగాహన సమావేశాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు సర్పంచ్ కనక ప్రతిభ గారు రేపు మధ్యాహ్నం 3 గంటలకు రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ నుండి ఢిల్లీకి బయలుదేరనున్నారు. మార్లవాయి గ్రామపంచాయతీకి ఈ అవకాశం రావడం గర్వకారణమని జిల్లా అధికారులు,ప్రజా ప్రతినిధులు మరియు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ కనక ప్రతిభ గారికి అభినందనలు తెలిపారు.

# భారతీ మండల సమావేశం ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవము

నెక్కొండ 09 మార్చి మన నేషనలిస్ట్ వాయిస్

మండల కేంద్రంలోని భారతీ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మండల సమాఖ్య అధ్యక్షురాలు రజిత అధ్యక్షతన అడిషనల్ డిఆర్డిఓ రేణుకా దేవి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని, ప్రోత్సాహకాలను, పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకొని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని అన్నారు. ఈ సందర్భంగా సందర్భంగా కేక్ కట్ చేసి ప్రతిభ కనబరిచిన వివోఏలు, గ్రామ సంఘాలకు, మహిళా ఉద్యోగులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య కోశాధికారి స్వప్న, ఏపీఎం కిరణ్ కుమార్, ఏపీఎం రాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ భాగ్య, మండల సమాఖ్య పాలకవర్గం, సీసీలు, సిబ్బంది, గ్రామ సంఘ అధ్యక్షులు మరియు వివోఏ లు పాల్గొన్నారు.



# ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు: ప్రభుత్వానికి కవిత వార్నింగ్

మొదటిపేజీ తరువాయి

ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు.

# మెన్షన్ హౌస్ మల్లేష్ మూవీ లో గడ్డం మైపాల్ పెళ్లి చెడగొడుతున్న పాత్ర

(మన నేషనలిస్ట్ వాయిస్ )/ చిన్న శంకరంపేట



శ్రీనాథ్ మాంగంటి హీరోగా బాల సతీష్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం మల్లేష్ ఇందులో గాయత్రీ రమణ సాయి కామాక్షి భాస్కర్ల హీరోయిన్ల గా నటించారు. రాజేష్ నిర్మించిన ఈ చిత్రం ఈనెల 6న విడుదల అయింది ఈ సందర్భంగా మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని జంగరాయి గ్రామానికి చెందిన గడ్డం మైపాల్ ఈ మూవీలో ఒక డైలాగ్ క్యారెక్టర్ చిత్రానికి అవకాశం రాగా అతను మూవీలో పెళ్లి అవుతుండగా పెళ్లిని చెడగొడుతున్న దృశ్యం నిర్వహించారు. ఈ పాత్రలో అతని డైలాగు చదివింపులు ఇంకా రెండు మూడు పెళ్లిళ్లకి వెళ్ళాలి పంతులుగారు ఈడనే ఉంటే కుదరదు కదా అనే డైలాగ్ గంజి బొక్కయ్య క్యారెక్టర్ గడ్డం మైపాల్ ఈ సినిమాలో క్యారెక్టర్ గా నిర్వహించారు. తాను అంచెలంచెలుగా ఎదగాలని గ్రామ ప్రజలు కోరుకున్నారు.



# ప్రభుత్వ భూములు కనిపిస్తే చాలు జెసిబి లతో మాయం చేస్తున్న మట్టి మాఫియా

**చెరువు, ప్రభుత్వ భూమి ఏదైనా జేసీబీలతో తవ్వకాలు అధికారుల నిర్లక్ష్యమేనా?**

నెక్కొండ 09 మార్చి మన నేషనలిస్ట్ వాయిస్

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్నకోర్పోల్ గ్రామంలో ఉన్న ఊర చెరువులో ఎలాంటి అనుమతులు లేకుండానే భారీ యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్న ఘటన స్థానికంగా ఆందోళనకు దారి తీసింది. చెరువు పరిధిలో కొందరు ఆక్రమణదారులు జేసీబీలతో బావులు తవ్వడం, ఇప్పటికే ఉన్న బావుల్లోని పూడికను తొలగించడం జరుగుతుండటంతో గ్రామస్తులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. చెరువు వంటి ప్రజా సంపదలో ఇలాంటి పనులు అధికారుల అనుమతి లేకుండా జరగడం ఏమిటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. చెరువులు గ్రామాలకు జీవనాధారం కాగా, వాటిలో అక్రమ తవ్వకాలు కొనసాగితే భవిష్యత్తులో పర్యావరణానికి, నీటి నిల్వలకు తీవ్ర నష్టం కలిగే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో హైడ్రా తరహా కఠిన వ్యవస్థ అవసరం ఉందని ప్రజలు కోరుతున్న తరుణంలో చెరువుల వంటి ప్రభుత్వ భూముల్లో ఇలాంటి అక్రమాలు జరగడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ భూమి కనిపిస్తే చాలు అది చెరువు, ఖాళీ స్థలం అటవీ పరిధి స్థలం కావచ్చు జెసిబి లతో మట్టి మాఫియా మాయం చేస్తున్న మండలంలోని ప్రతి జెసిబి ల మీద నిఘా పెట్టలేక, కన్నెత్తి చూడలేకపోతున్నారు. గ్రామాలలో సర్పంచ్, కార్యదర్శులకు బాధ్యత కూడా లేదా అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత వివిధ శాఖ అధికారులు మండలంలోని ప్రతి జేసీబి లపై నిఘా పెంచాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కావున సంబంధిత రెవెన్యూ, పంచాయతీ రాజ్, అటవీ, నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి చెరువులో జరుగుతున్న తవ్వకాలను నిలిపివేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చిన్నకోర్పోల్ గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.



# రైతుబంధు పథకం బంద్... రాహుల్ బంద్ స్టార్ట

మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ఏడాదికి రూ. వెయ్యి కోట్లు పంపడమే రాహుల్ బంధు పథకమని ఆయన అభివర్ణించారు. సంవత్సరానికి రూ.1000 కోట్లు కప్పం కట్టి తన పదవిని సీఎం రేవంత్ రెడ్డి కాపాడుకొంటున్నారని ఆరోపించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేటీఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆయన ఘనంగా సన్మానించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం అంటే ఇళ్లు కూలగొట్టడమేనా అని ప్రశ్నించారు. మూడో పంటకు రైతు బంధు వేయాలన్నారు. కానీ నేటికి మూడో నెల వచ్చిన రైతు బంధు వేయడం లేదని రేవంత్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థిక కష్టాలు ఉన్న మాట నిజమైతే రూ.లక్షన్నర కోట్లతో మూసి సుందరీకరణ ఎవరు చేయమన్నారంటూ రేవంత్ ప్రభుత్వాన్ని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. రైతు బంధు మీద దృష్టి పెట్టు.. అంతేకానీ రాహుల్ బంధు మీద కాదంటూ సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ చురకలంటించారు. ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వికలాంగుల ఇళ్లను సైతం నిర్దాక్షిణ్యంగా కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# సంపాదకీయం

## ఇరాన్‌తో ఎలాంటి డీల్ ఉండదు

### ప్రపంచం నెత్తిన చమురు సంక్షోభం !

చమురు ధరలు దారుణంగా పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. ఇరాన్‌పై యుద్ధం కారణంగా భారత్ సహా అనేక దేశాలు ఇంధన సమస్యలు ఎదుర్కోబోతున్నాయి. ఇప్పటికే గ్యాస్ ధరలు పెంచేశారు. సిలిండర్‌పై 80 రూపాయాలు పెరిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో కేవలం గృహవినయోగ సిలిండర్లనే సరఫరా చేయాలని నిర్ణయించారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షలు విధించారు. కేవలం గృహావసరాలకే సరఫరా చేయాలని దేశాలు ఇచ్చారు. ఇకపోతే విదేశాల్లో సైతం కార్ల ఇంధన ధరలు పెరిగాయి. అమెరికాలోనూ గ్యాస్ ధరలతో అక్కడి వారు గగ్గోలు పెడుతున్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగుతున్నది. పది రోజులుగా వరుస దాడులు జరుగుతున్నాయి. ఇది ఇంకెంత కాలం సాగుతుందో చెప్పలేం. మర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా చమురు నౌకలు కదిలే పరిస్థితి లేదు. అందుకే యుద్ధంతో భారత్ చమురు దిగుమతులకు ముప్పు ఏర్పడే ప్రమాదం కనిపిస్తున్నది. యూరప్‌లో చమురు ధరలు బ్యారెల్‌కు 20 డాలర్లు పెరిగి 80 డాలర్లకు చేరింది. హోర్మోజ్ జలసంధి కూడా మూతపడితే 100 డాలర్లకు కూడా చేరే ప్రమాదం పొంచి ఉన్నదని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. సూయిజ్ కాలువ, ఎర్ర సముద్రం నౌకాయానా నికి తీవ్ర అంతరాయం కలుగుతున్నది. దీంతో ప్రపంచ వాణిజ్యంపై ప్రభావం పడుతున్నది. ఈ మార్గాల్లో భారత్ రోజుకు 26 లక్షల బ్యారెళ్ల చమురును దిగుమతి చేసుకుంటుంది. ఒకవేళ బ్యారెల్‌కు 10 డాలర్ల చొప్పున పెరిగితే, మొత్తం 15 బిలియన్ డాలర్ల అధిక వ్యయం అవుతుంది. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ఒపెక్ ఉత్పత్తిని పెంచవచ్చు. కానీ దీర్ఘకాలిక యుద్ధంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మందగించే ప్రమాదం ఉన్నది. అంతేకాకుండా గల్ఫ్ దేశాలకు ఆర్థిక నష్టాలు, అమెరికా ప్రతిష్ఠకు విఘాతం కలిగే పరిస్థితులు నెలకొన్నాయి. యుద్ధ వాతావరణంతో అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌తోపాటు పశ్చిమాసియాలోని ఆర్థిక వ్యవస్థలు, ప్రజల రోజువారీ జీవితాలను సంక్షోభం లోకి నెట్టేలా కనిపిస్తున్నది. ట్రంప్ మూర్ఖపు నిర్ణయం కారణంగా ప్రపంచం మొత్తం ఆర్థిక చక్రబంధంలో ఇరుక్కోవాలసి వస్తోంది. చమురు సరఫరా మార్గాల్లో అంతరాయల వల్ల వాటి ధరలు విపరీతంగా పెరిగి, దీర్ఘకాలికంగా ప్రతికూల ప్రభావం పడుతుంది. చమురు ధరలు పెరగడంతో వాల్‌స్ట్రీట్ 800 పాయింట్లు పడిపోయింది. పెట్రోల్, ఆహారం సహా అన్నింటి ధరలు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులు చమురు కంపెనీలకు లాభాలు తెచ్చిపెట్టవచ్చు. కానీ ప్రజలకు ఇబ్బందులు తప్పవు. అమెరికాకు దేశీయంగా చమురు ఉత్పత్తి ఎక్కువగా ఉండటం కొంత ఉపశమనం కావొచ్చు. కానీ ఇరాన్ బలాన్ని పట్టించుకోకపోతే ఇది ఇరాక్ యుద్ధంలా పెద్ద తప్పుగా మారే ప్రమాదం ఉన్నదనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతున్నది. ఈ యుద్ధంలో అణ్వాయుధాల వినియోగం జరిగినా, రష్యా, చైనా ప్రత్యక్షంగా యుద్ధంలోకి దిగినా అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడుతుంది. ఈ యుద్ధం వల్ల జపాన్ వంటి ఆసియా దేశాలు అమెరికాపై నమ్మకం కోల్పోయి డాలర్‌కు దూరమయ్యే ప్రమాదం కూడా ఉంటుందనే అభిప్రాయాలు ఉన్నాయి. అమెరికా- ఇజ్రాయెల్ జరుపుతున్న దాడులను తిప్పి కొట్టేందుకు ఇరాన్ చేస్తున్న ప్రతిదాడుల కారణంగానే ఉద్రిక్తతలు ఇప్పట్లో తగ్గేలా లేవు. ఇరాన్ తలొగ్గేది లేదని, లొంగిపోయేది లేదని తేల్చి చెప్పింది. ఇరాన్‌ను ధ్వంసం చేసే వరకు ట్రంప్ నిద్రపోయేలా కనిపించడం లేదు. ఇప్పటికే టర్కీ నుంచి దుబాయి వరకు అమెరికాకు చెందిన సైనిక స్థావరాలు, పోర్టులు, చమురు శుద్ధి కేంద్రాలు, విమానాశ్రయాలు ఇలా 27 ప్రాంతాలపై ఇరాను విరుచుకుపడింది. ఇవన్నీ కూడా తక్కువ ఖర్చుతో కూడిన డ్రోన్‌ల ద్వారానే జరిపినట్టు తెలిసింది. రవాణా మార్గాలపై ఈ దాడులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. దుబాయి, సౌదీ అరేబియా కూడా తీవ్రమైన కష్టాల్లో కూరుకుపోయాయి. ఇరాన్ వినియోగిస్తున్న ఆధునిక ఆయుధాలను దుబాయి, సౌదీ అరేబియా బలహీనమైన రక్షణ వ్యవస్థలు దీటుగా ఎదుర్కోలేకపోతున్నాయి. పెద్ద కంపెనీలు కార్యకలాపాలు నిలిపివేశాయి. దుబాయిలోని 50 లక్షల మంది భారతీయులపైనా ప్రభావం పడుతున్నది. ప్రస్తుత యుద్ధం కారణంగా బ్రిటన్, ఫ్రాన్స్ కాలంలో రూపొందిం చిన పాత సరిహద్దులు కూడా మారిపోయే అవకాశం ఉన్నది. సంక్షోభంగా కారణంగా గల్ఫ్ రాజ్యాల్లో నిరుద్యోగం పెరిగితే ప్రజల్లో అసంతృప్తి వెల్లువెత్తుతుంది. అమెరికా సైన్యం వెనక్కి వెళ్లిపోవాలని ఇరాక్‌లో డిమాండ్‌లు వినిపిస్తున్నాయి. అమెరికా సైనిక స్థావరాలపై జరిగిన దాడుల పట్ల టర్కీ సంతోషం గానే ఉన్నదని కొందరు భావిస్తున్నారు. యుద్ధ వాతావరణంలో యూరప్ మాటలకే పరిమితమైందని విమర్శలు ఎదుర్కొంటున్నది. భారత్ చౌకైన రష్యా చమురుపై ఆధారపడుతున్నది. చైనా తన వాణిజ్య మార్గాలను, నౌకాశ్రయాలను రక్షించుకునేందుకు ప్రయత్నిస్తున్నది. దాడుల కారణంగా ఇరాన్ ప్రజలు తమ అత్యున్నత నాయకుడిని కోల్పోయారు. ఇరాన్ సైనిక కేంద్రాలపై అమెరికా 1,700 దాడులు చేసింది. ఇరాన్ వ్యూహాత్మకంగా ప్రతిస్పందిస్తున్నది. పర్షియన్ నాగరికతకు చెందిన దీర్ఘ చరిత్ర కారణంగా ప్రజలు ఐక్యంగా నిలుస్తున్నారని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకొని ఆ దేశంలో పెద్దగా కల్లోలం కనిపించడంలేదు. రష్యా, చైనా మద్దతుతో యుద్ధం నిలువగలిగితే ప్రపంచానికి అది విజయం అవుతుంది.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## కొత్తగూడెంలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు రావాల్సిందే

### రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర

**న్యూఢిల్లీ,మార్చి 9( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

మనం 'వికసిత భారత్ 2047' దిశగా అడుగులు వేస్తున్నామని, ఈ ప్రయాణంలో పర్యావరణ శాఖ అంటే అనుమతులిచ్చే ఆఫీసు మాత్రమే కాదని, దేశాభివృద్ధికి ఒక 'దిక్సూచి' లాంటిదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అంతర్జాతీయ సోలార్ అలయన్స్, గ్లోబల్ బయోఫ్యూయల్స్ అలయన్స్‌లో భారత్ చూపిస్తున్న నాయకత్వాన్ని ఆయన అభినందించారు. పర్యావరణం, అడవుల పరిరక్షణపై రాజ్యసభలో సోమవారం సాయంత్రం జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. పారిస్ ఒప్పందం లక్ష్యాలను చేరుకోవడంలో జీ-20 దేశాల్లో భారత్ ముందు వరుసలో ఉందని ఎంపీ తెలిపారు. దేశానికి బొగ్గు, విద్యుత్తును అందిస్తూ వెలుగులు నింపుతున్న రాష్ట్రం తెలంగాణ అని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటూనే అభివృద్ధి చెందడం ఎలాగో మాకు తెలుసు అని ఎంపీ అన్నారు. సుస్థిర మైనింగ్ కోసం రాష్ట్రంలోని భద్రాద్రి కొత్తగూడెంలో నెలకొన్న చారిత్రాత్మక సింగరేణి కాలరీస్ కు నిలయమని ఎంపీ రవిచంద్ర తెలిపారు. పర్యావరణ అనుమతుల కోసం ఉన్న 'పరివేష్ 2.0' (ఖజీసతిల।బర 2.0) పోర్టల్‌ను మరింత సులభతరం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఇది కేవలం అనుమతులకే పరిమితం కాకుండా, మైనింగ్ పూర్తయ్యాక ఆ భూములను మళ్లీ అడవులుగా మార్చే సాంకేతిక సాయం కూడా అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి చేశారు. విషన్ లైఫ్ అనేది ప్రపంచవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిందని, దీని ఉపయోగాలు గిరిజన ప్రాంతాలకు కూడా చేరాల్సి ఉందని ఎంపీ ఆకాంక్షించారు. పర్యావరణానికి మేలు చేసే 'నేచర్ బేస్డ్ ప్రోడక్ట్స్', సుస్థిర ఇంధనాలపై పరిశోధన చేసే సంస్థలను ప్రభుత్వం ప్రోత్సహించాలని ఎంపీ వద్దిరాజు కేంద్రానికి సూచించారు. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా 'తెలంగాణకు హరితహారం' పథకం గురించి చెప్పాల్సిన బాధ్యత తనపై ఉందని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ విజయవంతంగా అమలు చేయడంతో అడవుల శాతం 7శాతం పెరిగిందని, ఇది దేశానికే ఒక ఆదర్శనీయమని ఎంపీ వెల్లడించారు. ÷ూష్ట్రాల అవసరాలకు అనుగుణంగా సకాలంలో విడుదల చేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర కోరారు. కొత్తగూడెం, మణుగూరు వంటి అటవీ ప్రాంతాల్లో క్రూర మృగాల వల్ల వ్యవసాయానికి, రైతులకు నష్టం జరుగుతున్నదని.. ఈ సమస్యను అరికట్టడానికి సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, బాధిత రైతులకు తక్షణమే నష్టపరిహారం అందేలా చూడాలని ఆయన అభ్యర్థించారు. కొత్తగూడెంలో ప్రతిపాదించిన గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్, రైల్వే డివిజన్ వంటి ప్రాజెక్టుల విషయంలో పర్యావరణాన్ని కాపాడుతూనే పనులను వేగవంతం చేయాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు. అడవులను కాపాడుకుందాం, అందులో నివసించే ప్రజలను గౌరవిద్దాం'అని కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ రవిచంద్ర సలహా ఇచ్చారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం వల్ల తెలంగాణ ఒక వింతైన, భయంకరమైన సమస్యను ఎదుర్కొంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కోతులు గ్రామాలపై, పంట పొలాలపై దాడులు చేస్తున్నాయని, రైతులు కష్టపడి పండించిన కూరగాయలు, పూలు, పండ్ల తోటలను పూర్తిగా నాశనం చేస్తున్నాయని ఎంపీ రవిచంద్ర తెలిపారు. ఫలితంగా రైతాంగం ఆర్థికంగా నష్టపోతోందని ఆయన చెప్పారు. కోతులు ఇళ్లలోకి చొరబడి పసిపిల్లలపై దాడులు చేస్తున్నాయని, కోతులు కరవడం వల్ల పిల్లలు తీవ్ర గాయాల పాలవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఇళ్లలో ఉండాలన్నా, బయట తిరగాలన్నా ప్రజలు భయాందోళనతో గడుపుతున్నారని ఎంపీ వాపోయారు. కోతుల బెడద రాష్ట్ర సమస్య మాత్రమే కాదని కేంద్ర ప్రభుత్వం దీనిని "వన్యప్రాణి-మానవ ఘర్షణ"కింద గుర్తించాలని ఆయన సూచించారు. కోతుల పునరావాస కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక నిధులు కేటాయించాలని ఎంపీ డిమాండ్ చేశారు. అడవుల్లో వాటికి కావాల్సిన ఆహారం లభించేలా 'ఫల వృక్షాలను' నాటేందుకు కాంపా నిధులను మళ్లించాలని ఎంపీ రవిచంద్ర సలహా ఇచ్చారు. పర్యావరణాన్ని కాపాడుకోవడంతో పాటు, ప్రజల ప్రాణాలు, రైతుల పంటలను కాపాడటం కూడా ఈ మంత్రిత్వ శాఖ బాధ్యతని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# శ్రీవారికి అపచారం చేస్తే ఊరుకునేది లేదు

## లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు

### గతంలో జరిగిన పొరపాట్లు లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలు

### నంద్యాల జిల్లా పర్యటనలో సీఎం చంద్రబాబు

**నంద్యాల,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):**

శ్రీవారికి అపచారం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని, మతవిద్వేషాలను రెచ్చగొట్టాలని చూస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు హెచ్చరించారు. లడ్డూ కల్తీపై ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సోమవారం డోన్ నియోజకవర్గంలోని కొత్తబురుజు గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటించారు. రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ఉండటం ఏంటి అని ప్రశ్నించారు. ఇదేంటని అడిగితే బాధితులపైనే కేసులు పెట్టారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన తప్పులను సరిచేస్తున్నామని చెప్పారు. రికార్డులు తారుమారు చేయకుండా పకడ్బంధీగా పాస్‌పుస్తకాలు ఇస్తున్నామని, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఎవరు తప్పు చేసినా వెంటనే తెలుస్తుందన్నారు. ఒక్కపైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత తమదని స్పష్టం చేశారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాక్ బుక్స్ ఇస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని సీఎం అన్నారు. గత ఐదేళ్లు దుర్మార్గ పాలన సాగిందని సీఎం విమర్శించారు. ల్యాండ్ టైట్లింగ్ చట్టాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలుగా వ్యవహరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారని సీఎం ఆరోపించారు. గత వైసీపీ ప్రభుత్వం తిరుమల పవిత్రతను దెబ్బతీసే ప్రయత్నం చేసిందని విమర్శించారు. సీబీఐ రిపోర్ట్ ఇచ్చినా లడ్డూ కల్తీపై తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమలపై దృష్టి పెట్టానని సీఎం తెలిపారు. కల్తీ మద్యంతో చాలా మంది చనిపోయేలా చేశారని ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. హంద్రీనీవాతో తాగునీరు, కుప్పానికి కూడా నీళ్లు ఇచ్చామని చెప్పారు. రాయలసీమలో ప్రతి ఎకరానికి నీళ్లు ఇవ్వాలనేది తన సంకల్పమని పేర్కొన్నారు. మాజీ మంత్రి వివేకాను దారుణంగా చంపారని.. నాన్న లేరు చిన్నాన్న కూడా లేరంటూ డ్రామాలు ఆడారని సీఎం విమర్శించారు. నారాసుర రక్తచరిత్ర అంటూ తన చేతిలో కత్తి పెట్టారని ఆరోపించారు. జగన్ మాటలు నమ్మి 2019లో తనకు ఓటు వేయలేదని చెప్పారు. తప్పును కప్పిపుచ్చుకోవడానికి




ఎదురుదాడి చేస్తున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేశారు. డబ్బు మీద ఆశతో ఒక్కరి కంటే ఎక్కువ మందిని కనడం లేదని ముఖ్యమంత్రి అన్నారు. ఇప్పుడు ఇద్దరి కంటే ఎక్కువ మందిని కనాల్సిన అవసరం వచ్చిందని తెలిపారు. పెద్ద కుటుంబానికి ఎక్కువ సహాయం చేసేలా పథకాలు తీసుకొస్తామన్నారు. రైతే రాజు కావాలని.. రైతు అప్పులపాలు కావడానికి వీల్లేదన్నారు. దీపం పథకం ద్వారా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని అన్నారు. గత పాలనకు ఈ పాలనకు తేడా ఏంటో ప్రజలే గమనించాలన్నారు. ఇప్పుడు రాష్ట్రానికి పెట్టుబడులు పెద్ద ఎత్తున వస్తున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు పూర్కొన్నారు. కాగా.. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హార్టికల్చర్ పంటల ఉత్పత్తుల స్టాళ్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఫ్రూట్ కవర్ల వాడకం వల్ల పండ్లకు మంచి ధర లభిస్తుందని హార్టికల్చర్ అధికారులు తెలిపారు. దీనిపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని సీఎం అధికారులకు ఆదేశించారు. కవర్ తొడిగిన పండ్ల నాణ్యతను, కవర్ లేని పండ్ల నాణ్యతను సీఎం స్వయంగా పరిశీలించారు. జిల్లాలో మంచి రేట్లు రావడానికి వివిధ వెరైటీల పంటలను ప్రోత్సహించాలని సూచించారు. భూగర్భ జలాల స్థాయిలు పెరిగేలా నీటి సంరక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# నిరుద్యోగులను మోసగించిన ప్రభుత్వం

## ఉద్యోగ నోటిఫికేషన్లపై హామీలకు దిక్కేది

### అసెంబ్లీలో అన్ని సమస్యలపైనా నిలదీస్తాం

**నిజామాబాద్,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ )**

ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న హామీ గాలిలో కలిసింది. అసెంబ్లీ సాక్షిగా విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ అభాసుపాలయ్యింది. రెండున్నరేండ్లు గడుస్తున్నా నోటిఫికేషన్లు ఎండమావిగా మారాయని మాజీమంత్రి,, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి అన్నారు. వీటన్నటిపైనా వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఎంగడతామని అన్నారు. ఉద్యోగాల కల్పన, హామీలను నిలదీస్తామని అన్నారు. అయితే సమాధానం చెప్పేందుకు ప్రభుత్వం సిద్దంగా లేదని అర్థం అవుతోందన్నారు. నిరుద్యోగులు రెండున్నరేండ్లుగా కండ్లుకాయలు కాసేలా ఎదురుచూసినా ఫలితం లేకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం తమను నమ్మించి మోసం చేసిందంటూ నిరుద్యోగులు నిరసనలు వ్యక్తం చేస్తున్నా, ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. హామీ మేరకు ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వాలని వేముల డిమాండ్ చేశారు. ఇదిలావుంటే పోలీస్‌శాఖలో తక్షణమే 20 వేల పోస్టులతో ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని 'పోలీస్ ఉద్యోగాల నిరుద్యోగ జేఏసీ' డిమాండ్ చేస్తున్నది. భారీగా నిరసలకు పిలుపునిచ్చింది. భారీ ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఇప్పటికే ఆవిష్కరించింది. వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, వయోపరిమితిని 35 ఏండ్లకు పెంచాలని, జీవో 46ను రద్దు చేయాలని, లాంగ్‌జంప్‌ను 3.8 మీటర్లకు తగ్గించాలనే ప్రధాన డిమాండ్లతో నిరసన చేపడుతున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పోలీస్ ఉద్యోగార్థులకు అలవిగాని హామీలు ఇచ్చిందని, తీరా అధికారంలోకి వచ్చాక తమను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ఇదిలావుంటే ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్‌ల కోసం కర్ణాటక తరహాలో ఉద్యమిస్తామని నిరుద్యోగులు ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నారు. జనరల్ ఉద్యోగాలకు తక్షణం నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 'తెలంగాణ నిరుద్యోగ జేఏసీ' ఆధ్వర్యంలో 13న నిరుద్యోగ మార్చ్




నిర్వహించనున్నారు. రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో ప్రభుత్వం విఫలమైనందున నిరుద్యోగ మార్చ్‌కు భారీగా నిరుద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. 13న అసెంబ్లీ ముట్టడితోపాటు, టీజీపీఎస్సీని కూడా ముట్టిస్తామని నిరుద్యోగ జేఏసీ నాయకులు ప్రకటించారు. ఏడాదికి ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో, బడ్జెట్ సమావేశాలలోపు అన్నిశాఖల్లో ఉన్న ఖాళీలతో మరో జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేసారు. 2024 ఆగస్టులో అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్ చిత్తు కాగితంలా మారిపోయిందని మండిపడ్డారు. ఆ జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు వస్తాయని ఆశించారని, నోటిఫికేషన్లు ఇవ్వకపోవడంతో కోచింగ్ సెంటర్లలోనే సమయం, డబ్బు వృథా అవుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడంతో డబ్బులు పంపేందుకు కూడా తల్లిదండ్రులు సంకోచిస్తున్నారని, స్వగ్రామాలకు వెళ్తే తలెత్తుకొని తిరిగే పరిస్థితి లేదని నిరుద్యోగులు వాపోతున్నారు.

# గీతంకు వనమహోత్సవ అవార్డు

## మంత్రి వివేక్ చేతుల మీదుగా అందుకున్న గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ

పటాన్చెరు, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గత ఏడాది (2025లో) చేపట్టిన పర్యావరణ స్థిరత్వం, హరిత కార్యక్రమాల నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా వన మహోత్సవ అవార్డు 2026తో సత్కరించారు. హైదరాబాదులో జరిగిన కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ యొక్క 2025-26 వార్షిక సమావేశంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి చేతుల మీదుగా గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ ఈ అవార్డును అందుకున్నారు. పెద్దయెత్తున మొక్కలు పెంచడం, ప్రాంగణంలో పర్యావరణ హిత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించి, పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహిస్తున్న సంస్థలకు ఈ అవార్డును ప్రదానం చేస్తారు. గీతం హైదరాబాదు ప్రాంగణం నిరంతరం మొక్కల పెంపకం, పర్యావరణ అవగాహనా సదస్సులు, సమాజాభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోంది. తద్వారా విద్యార్థులు పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనడానికి, ప్రాంగణంలో ఆ సంస్కృతిని నిరంతరం కొనసాగించేలా ప్రోత్సహిస్తోంది. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, వివిధ స్కూళ్ల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు,




పలు విభాగాల అధిపతులు తదితరులు ప్రతిష్ఠాత్మక వన మహోత్సవ అవార్డును అందుకున్నందుకు హర్షం వెలిబుచ్చారు. పర్యావరణ బాధ్యత, స్థిరమైన అభివృద్ధికి విశ్వవిద్యాలయం యొక్క నిరంతర నిబద్ధతకు గుర్తింపుగా ఈ అవార్డు దోహదం చేస్తుందని వారు అభివర్ణించారు.

# ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి





## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి

సిద్దిపేట కలెక్టరేట్, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్ :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాలిక కార్యక్రమాలు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం జిల్లా వ్యాప్తంగా 99 రోజులు చురుగ్గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి ముందు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక కార్యక్రమాన్ని జిల్లాల్లో ప్రభావవంతంగా అమలు చేయాలని అన్నారు. ముఖ్యంగా జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ శాఖల వారీగా నిర్దేశించిన కార్యక్రమాలను ప్రతిరోజు జిల్లాస్థాయి నుండి గ్రామాల స్థాయి వరకు నిర్వహించి ఆయా కార్యక్రమాల వివరాలను ఫోటోల తో సహా ఆన్లైన్లో పొందుపరచాలని సూచించారు. ఈనెల 6 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న పరిశుభ్రత పైళ్ళ పరిష్కారం కార్యక్రమాన్ని అన్ని శాఖలలో నిర్వహించి కార్యాలయాలను శుభ్రంగా చేయడంతో పాటు పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలని అన్నారు. మున్సిపాలిటీలు, గ్రామాలలో అన్ని వీధులు శుభ్రమయ్యేలా పారిశుద్ధ్య కార్యక్రమాలను పగడ్బందీగా నిర్వహించాలని, అన్ని సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూల్స్, ఇతర విద్యాసంస్థలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి శుభ్రం చేయాలని అన్నారు. రవాణా శాఖ వారు జిల్లాలోని వాహనాల డ్రైవర్లకు వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాలయాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి తగు వైద్య సేవలు అందించాలని అన్నారు. త్రాగునీరు సమస్య తలెత్తకుండా గ్రామాలలో, మున్సిపాలిటీలలో తగు ఏర్పాట్లు చేయాలని, గృహ అవసరాలకు, వ్యవసాయ అవసరాలకు సరఫరా చేస్తున్న విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లను సరిచేయాలని అన్నారు. మున్సిపాలిటీలు, జిల్లా వ్యాప్తంగా గ్రామాలలో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు పిల్లలకు సిద్దిపేట గవర్నమెంట్ జనరల్ ఆస్పత్రితో పాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సిహెచ్సి లలో హెచ్పీవీ వ్యాక్సినేషన్ చేయించాలని అన్నారు. 12వ తేదీన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంపై మున్సిపల్ కమిషనర్లు, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ అబ్దుల్ హమీద్, జిల్లా రెవెన్యూ ఆఫీసర్ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


# సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్

## సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్ :

సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7 (1), 2016, యాక్ట్, 22 (1) (ఏ)నుండి (ఎఫ్) అండ్ 22 (2) (ఏ) అండ్ (బీ), అండ్ 22 (3) సిటీ పోలీస్ యాక్ట్, 1348 నంబర్ IX ఫాస్లి సెక్షన్ 30 పోలీస్ యాక్టు 1861 ప్రకారం తేది 09-03-2026 ఉదయం 06:00 నుండి 24-03-2026 ఉదయం 06:00 గంటల వరకు అమలులో ఉంటుందని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. "కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా సంబంధిత ఏసీపీ అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుంది" అని తెలియజేశారు. శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సీపీ సూచించారు. సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు తేదీ 09-03-2026 ఉదయం 6 గంటల నుండి తేదీ 24-03-2026 ఉదయం 6 గంటల వరకు అమలులో ఉంటుందని, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ 7(1) 2016, యాక్ట్, సెక్షన్ 55 డీబీ (ఏ), 45 డీబీ (ఏ), 65 డీబీ (ఏ), 30 పోలీస్ యాక్ట్ 1861, రూల్ నెంబర్ 8 నోస్ పొల్యూషన్, (రెగ్యులేషన్ అండ్ కంట్రోల్) రూల్స్ 2000 ప్రకారం పోలీస్ కమిషనర్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు, రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా శబ్ద కాలుష్యం నుండి కాపాడేందుకు భారీ సౌండ్లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించడం జరిగిందని పేర్కొన్నారు. మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసీపీ అధికారుల అనుమతి పొందాలని సూచించారు. పై నిబంధనలు ఉల్లంఘించి డీజే వినియోగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పై నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సెక్షన్ 223 బిఎన్ఎస్, సెక్షన్ 70(ఏ), 70(బీ) 70 సీ, 76, సిటీ పోలీస్ యాక్ట్ 1348 ఫాస్లి సెక్షన్ 76, సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# ట్రైబల్ వెల్ఫేర్ డైరెక్టర్గా సంతోష్ బాధ్యతలు స్వీకరించిన అధికారి

హైదరాబాద్,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

గిరిజన సంక్షేమశాఖ నూతన సంచాలకులుగా సంతోష్ బి.ఎం బాధ్యతలు సవీకరించారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో సోమవారం సంతోష్ గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ గా బాధ్యతలు చేపట్టారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా విభాగాల అధికారులు, సిబ్బందితో వారి వారి విధులు, పనులను గూర్చి సమీక్ష చేశారు. చేయవలసిన పనులను గూర్చి తనకు విభాగాల వారీగా తెలియజేయాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ-ఫైల్స్ పెట్టడం కూడా ప్రారంభించాలన్నారు. విభాగాలవారీగా అధికారులు తమ విధులు, బాధ్యతల గురించి తనకు వివరాలు ఇవ్వాలని, ఆ మేరకు పనులు చేసుకుంటూ వెళ్తామని అన్నారు. గిరిజన సంక్షేమ పథకాలు అన్ని కూడా అడవులలో చివరి మజిలీలో ఉన్న చివరి గిరిజనులకు కూడా చేరేటట్లు ప్రణాళికలు రచించాలని, ప్రత్యేకించి గిరిజనుల ఆరోగ్యం, విద్యావకాశాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గిరిజన సంక్షేమం మీద పూర్తి అవగాహన ఏర్పరచుకుని వారం రోజులలో గిరిజన ప్రాంతాలలో పర్యటించి గిరిజన సమస్యలను, సంక్షేమ అవసరాలను తెలుసుకుని తదనుగుణంగా చర్యలు ÷ఖసుకుంటానని అన్నారు. ఈ సందర్భంగా సంతోష్ బి.ఎం. కి గిరిజన సంక్షేమ శాఖ అదనపు సంచాలకులు విట్టా సర్వేశ్వర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ బాలు, గిరిజన పరిశోధన సంస్థ సంచాలకులు డా. వి. సముజ్వల, జీసీసీ జీఎం ప్రతాప్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్లు పోచం, శ్రీమతి సంధ్యారాణి తదితర అధికారులు పూల మొక్కలు ఇచ్చి ఆహ్వానించారు. గిరిజన సంక్షేమ శాఖ సంచాలకులుగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం సచివాలయానికి వెళ్ళి సంక్షేమ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సబ్యసాచి ఘోష్ గారికి పూల మొక్క ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు.

# అయ్యప్ప మందిర అభివృద్ధికి విరాళం అందించిన వైస్ చైర్ పర్సన్ రేణుక

సదాశివపేట, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

పట్టణంలోని శ్రీ అయ్యప్ప మందిర అభివృద్ధి కోసం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ రేణుక సోమవారం రూ.1 లక్ష విరాళంగా అందజేశారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తూ రూ.1లక్షను విరాళంగా ప్రకటించి అందజేశారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని ఆలయ కమిటీకి హామీ ఇచ్చారు. దైవ సేవ చేయడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఆమె తెలిపారు. దేవాలయాలకు దాతలు వారికి తోచిన విధంగా సహాయ సహకారాలు అందిస్తే వారికి తప్పకుండా దైవానుగ్రహం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోనే శంకర్, ఉపాధ్యక్షుడు సుధాకర్, ట్రెజరర్ రాచన్న, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# శానిటేషన్ వర్కర్స్‌కు ఘన సన్మానం నిర్వహించిన కౌన్సిల్ బృందం

సదాశివపేట, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలో సేవలు అందిస్తున్న మహిళా శానిటేషన్ వర్కర్లను చైర్మన్ మునిపల్లి అంజమ్మ, వైస్ చైర్మన్ రేణుక, కమీషనర్ టి శివాజి మున్సిపల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. పట్టణ పరిశుభ్రత కోసం ప్రతిరోజూ కష్టపడుతున్న వారి సేవలను గుర్తించి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా శానిటేషన్ కార్మికులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి సన్మానం చేశారు. తదుపరి శానిటేషన్ వర్కర్స్ కి చీరలను బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో శానిటేషన్ వర్కర్ల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వర్షం, ఎండ అనే తేడా లేకుండా ప్రజల ఆరోగ్యం కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. సమాజం వారికి ఎప్పటికీ ఋణపడి ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మహిళా శానిటేషన్ కార్మికుల సేవలను కొనియాడుతూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రిటైర్డ్మెంట్ అయినా చంద్రయ్య, లలితలను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన కౌన్సిలర్స్ పులిమామిడి మమత, నిఖిత, లక్ష్మీ ప్రియ, పాతదొడ్డి అనిత, రోజా, గోపి ప్రియాంక, లావణ్య, గౌరిదేవి, వాజీద్, షజ్జి భాయ్, చిర్రు, ప్రేమ్, శేఖర్, అరుణ్, సాతాని శ్రీశైలం, గారెల తుల్జారామ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, ప్రజాప్రతినిధులు, అధికారులు, సామాజిక కార్యకర్తలు, పలువురు మహిళలు పాల్గొన్నారు.





# వజ్రమ్మ మరణం బాధాకరం మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

తొగుట మండలంలోని వెంకట్రావుపేటకు చెందిన కొక్కొండ లక్ష్మీనారాయణ సతీమణి వజ్రమ్మ (80) అకాల మరణం బాధాకరమని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తో కలిసి ఆమె భౌతిక కాయనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్బంగా తనవంతుగా రూ. 3వేల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో ఉప సర్పంచ్ లచ్చోళ్ల లింగం, వార్డు సభ్యులు మిద్దె శ్రీనివాస్, నాయకులు సుతారి రాములు, ఈదుగళ్ల పర్శరాములు, సింగోజీ కృష్ణ, పాత్కుల బాలయ్య, లింగంపేట లింగం, బెజ్జనమైన సందీప్, బెజ్జనమైన నవీన్, పిట్ల రాములు, రేపాక నాగయ్య, వడ్ల రాజేందర్ తదితరులు ఉన్నారు.



# నేటి మిలియన్ మార్చ్ డేను విజయవంతం చేయండి

## తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బంగరెడ్డి బాలలక్ష్మి

**రాయపోల్, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన మిలియన్ మార్చ్ ను స్మరించుకుంటూ ఈ నెల 10న గ్రేట్ మిలియన్ మార్చ్ డేను తెలంగాణ ఉద్యమాకరుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బంగరెడ్డి బాల లక్ష్మి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఛలో గన్ పార్క్ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు ఉద్యమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు నివాళులు అర్పించనున్నారని తెలిపారు. తెలంగాణ సాధనలో భాగంగా జరిగిన మిలియన్ మార్చ్ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు తిప్పిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మరువకుండా తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 10, 2026 న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద గ్రేట్ మిలియన్ మార్చ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని టీయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుచ్చమ్మ , జేఏసీ నాయకులు పంబాల చిత్తార, లింగారెడ్డి, నాగమణి, అనసూయ, మల్లమ్మ, యాదమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి తుమ్మలను కలిసిన ఎమ్మెల్యే సంజయ్

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరిన ఎమ్మెల్యే..

## త్వరతగతిన కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు మంత్రి హామీ..

**హైదరాబాద్, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని హైదరాబాద్ లోని వారి కార్యాలయంలో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గంలో మొక్కజొన్న పంట అధిక మొత్తంలో సాగు చేయడం జరిగిందని మొక్కజొన్న పంట కోత దశకు వచ్చినందున రైతులకు ఇబ్బంది లేకుండా, దళారుల చేతిలో మోసపోకుండా ప్రభుత్వం ద్వారా మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాలని కోరగా, వ్యవసాయ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించి త్వరితగతిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయటానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు.



# బీరంగూడ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా అదెల్లి రవీందర్ ఏకగ్రీవ ఎన్నిక

**పటాన్చెరు, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

బీరంగూడ గ్రామ అభివృద్ధి నూతన కమిటీని గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం బీరంగూడ కమ్యూనిటీ భవనంలో జరిగిన గ్రామ ప్రజల సమావేశంలో గ్రామ ప్రజలంతా కలిసి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా అదెల్లి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పిర్జపతి సత్యనారాయణ, నక్కల కిష్టయ్యలను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా చిన్న వీరేష్, కోశాధికారిగా బంటు శివ, కార్యదర్శులుగా బంటు రమేష్, దండు జ్ఞానేశ్వర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా బంటు ప్రవీణ్, పెద్దవీరేష్, సారా నరేష్, ఐ జ్ఞానేశ్వర్, ఆగమయ్య, సతీష్ గౌడ్, మహేష్, ఎడ్ల అశోక్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అదెల్లి రవీందర్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు, పెద్దలు తనపై ఉంచిన నమ్మకంతో అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు వారికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం అందరి సహకారంతో ముందుకు సాగుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మాజీ కౌన్సిలర్ ఎడ్ల రమేష్, ప్రకాష్ రెడ్డి, ఇంద్రేషం ప్రకాష్, సత్యనారాయణ, చిన్న వీరేశం, మాకం మల్లేష్, నక్కల కిష్టయ్య, గండయ్య, బిక్షపతి తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆక్రమిత ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం





## హెల్త్ సెంటర్, వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ..

**మానకొండూర్ ప్రతినిధి, మార్చి 09**

**, మన నేషనలిస్ట్ వాయిస్**

ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ లో నిర్మిం చనున్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం, మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఊర్కోబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణం పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తుది విడుతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు, పశువైద్యాధికారి డాక్టర్ టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు పోలు రాము, రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజుల స్వప్న, దేవేందర్, తమ్మనవేణి నర్సయ్య, మాతంగి అంజయ్య, జక్కని నవ్య,సతీష్, మల్లమ్మ, వీవోఏలు నగునూరి మంజుల, ఓరుగంటి శారదరెడ్డి, ఎండీ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నది తీరం పరిశీలన





## పారిశుధ్య పనులపై పలు సూచనలు..

## ధర్మపురిలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ..

## డాక్టర్లు సమయపాలన పాటించాలని ఆదేశం..

## జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్..

**జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్**

ధర్మపురి పట్టణంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పర్యటించి గోదావరి తీరంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా గోదావరి తీరం వద్ద పారిశుధ్య పరిస్థితులను ఆయన పరిశీలించి అక్కడ నిర్వహిస్తున్న శుభ్రత పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. గోదావరి తీరం వద్దకు పెద్ద సంఖ్యలో భక్తులు, ప్రజలు వచ్చే నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యం శుభ్రత పనులు నిర్వహిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని కల్పించాలని ఆదేశించారు. గోదావరి తీర ప్రాంతంలో చెత్తను సమయానికి తొలగించడం, చెత్త బుట్టలను ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. అలాగే గోదావరి తీరం పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. 2027 సంవత్సరంలో గోదావరి పుష్కరాలు రానున్న నేపథ్యంలో గోదావరి నది తీరంలో పారిశుధ్యం, స్నాన ఘాట్ల పనులపై తగిన శ్రద్ధ వహించి భక్తులకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అనంతరం ధర్మపురి పట్టణ కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి పరిశీలన చేసిన కలెక్టర్ బి. సత్య ప్రసాద్. ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలు మెరుగు పరచాలని డాక్టర్లు సమయపాలన పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓపిలను చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో ముందస్తు వ్యాధుల పట్ల డెంగ్యూ వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్స్పైర్ అయినటువంటి మెడిసిన్ ఉండకుండా చూసుకోవాలన్నారు. డాక్టర్లను వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న మంచినీటి సౌకర్యాలను ఎప్పటికప్పుడు నాణ్యతమైన వంట సామాగ్రి మంచి భోజనం అందించాలి ఆదేశించారు. ఈ పరిశీలనలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధు సూదన్, జిల్లా ఆస్పత్రి కోఆర్డినేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ , మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రాధాన్యతారంగాల రుణాల లక్ష్యసాధనకు బ్యాంకులు కృషి చేయాలి






## అదనపు కలెక్టర్ ఆర్డి మాధురి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09**

**, మన నేషనలిస్ట్ వాయిస్ :**

జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆర్డి మాధురి సూచించారు. డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ (డీసీసీ) జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్సి) సమావేశాన్ని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్డి మాధురి అధ్యక్షత వహించగా జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు సమావేశాన్ని సమన్వయం చేశారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏజిఎమ్ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ ఏజీఎమ్ /డిడి కృష్ణతేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సిద్దిపేట శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు హాజరయ్యారు.సమావేశంలో డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వివరాలు సమర్పించారు. జిల్లాలో పంట రుణాల లక్ష్యం రూ.2244.72 కోట్లకు గాను 65.93 శాతం, మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.4232.98 కోట్లకు గాను 62.97 శాతం, మొత్తం అడ్వాన్సులు రూ.16082.57 కోట్లకు గాను 68.89 శాతం సాధించినట్లు తెలిపారు.అదే విధంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర రంగాల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాల రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చురుకుగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్బిఐ ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకులకు కేటాయించిన గ్రామాల్లో ప్రధానమంత్రి జనసురక్ష పథకాల (పీఎంజేడీవై, పీఎంజేజేబీవై, పిఎంఎస్బివై, ఏపీవై)పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మంది లబ్ధిదారులను నమోదు చేయాలని సూచించారు. రీ-కేవైసి ప్రక్రియను పూర్తి చేయడం, నిర్విరామంగా ఖాతాలను నిర్వహించుకోవడం గురించి వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.నాబార్డ్ ఏజీఎం కృష్ణతేజ మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్, పశు సంవర్ధక, మత్స్యరంగ రుణాల కింద అర్హులైన లబ్ధిదారులకు మరింతగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీసీ ఈఓ జానకి రెడ్డి ఎస్సీ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు, డిఆర్‌డిఏ, డిఐసి తదితర విభాగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆపద సమయాల్లో సమాజానికి సేవ చేయాలి

## తారా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్

ఆపద పరిస్థితుల్లో ప్రజలను రక్షించేందుకు యువత ముందుండి సేవ చేయాలని తారా ప్రభుత్వ కళాశాల (ఏ) సంగారెడ్డి ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ అన్నారు. కళాశాలకు చెందిన 37 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు "ఆపద మిత్ర" (డిజాస్టర్ మేనేజ్మెంట్) కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు.మేరా యువ భారత్ సంగారెడ్డి వారి సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 27, 2026 నుండి మార్చి 5, 2026 వరకు నిర్వహించబడిందని, హైద రాబాద్‌లో హైడ్రా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన 37 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర శిక్షణ పొందారు. ఈ శిక్షణలో భాగంగా ఐఎమ్‌డీ విభాగం అధికారులు వరదలు, భారీ వర్షాలు, ఎండాకాలంలో తీవ్ర ఎండల నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై వివరించారు. అలాగే గ్యాస్ సిలిండర్ పేలుళ్లు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను ఎలా రక్షించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌డీఆర్ఎఫ్‌కు చెందిన సుధీర్ ఆపద సమయాల్లో ముఖ్యంగా వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలను ఎలా రక్షించాలి అనే అంశాలను వివరించారు. కుక్కకాటు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాథమిక చికిత్స, హార్ట్ అటాక్ వచ్చినప్పుడు సీపీఆర్ ఎలా చేయాలి వంటి అంశాలను




ప్రాక్టికల్‌గా విద్యార్థులకు చూపించారు. హైదరాబాద్ లోని బతుకమ్మ కుంటలో వరదల పరిస్థితిని అనుకరించి బోట్ల సహాయంతో ప్రజలను ఎలా రక్షించాలి అనే అంశాన్ని కూడా విద్యార్థులతో ప్రత్యక్షంగా ప్రాక్టీస్ చేయించారు. ఈ ఏడు రోజుల శిక్షణలో తమ కళాశాల విద్యార్థులు డిజాస్టర్ మేనేజ్మెంట్‌కు సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలను నేర్చుకోవడం ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన మేరా యువ భారత్, సంగారెడ్డి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి కిరణ్ కుమార్లకు కళాశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీశ్వర్, డాక్టర్ సదయ, కుమార్, డాక్టర్ వల్లి సౌభాగ్యం, ఇతర అధ్యాపక బృందం, శిక్షణ పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం





## సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్ :

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు పారిశుధ్యం, విద్యార్థులకు అందే సౌకర్యాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఆదేశించారు. ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇస్నాపూర్‌లోని జెడ్పీ హైస్కూల్ మరియు డంపింగ్ యార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, పారిశుధ్యం, ఉపాధ్యాయుల హాజరు తదితర అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తూ, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా కృషి చేస్తుందన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించాలని సూచించారు. హాల్ టికెట్లు అందాయా, అందులో వివరాలు సరిగ్గా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు రివిజన్ చేస్తున్నారా అని ప్రశ్నిస్తూ ఎలాంటి ఆందోళనలకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని విద్యార్థులను ప్రోత్సహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన షెడ్యూల్ సరిగా అమలు కావడం లేదని గుర్తించిన కలెక్టర్, సంబంధిత సంస్థకు నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గుడ్లు అందించడం లేదని గమనించి, వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల హెడ్ మాస్టర్ అనుమతి లేకుండా గైర్హాజరు కావడంపై ఆగ్రహించిన కలెక్టర్ హెచ్ ఎంకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని, అదేవిధంగా కొంతమంది ఉపాధ్యాయులు గైర్హాజరు కావడం పై ఎంఈఓ వివరణ ఇవ్వాలని, పర్యవేక్షణ లోపించినందుకు ఎంఈఓకు కూడా షోకాజ్ నోటీసు ఇవ్వాలని జిల్లా విద్యాధికారికి సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించబోమని కలెక్టర్ స్పష్టం చేసారు. శానిటేషన్ గ్రాంట్ కింద ఎంత మందిని ఎంగేజ్ చేసుకుంటున్నారో, వారి పేర్లు, ఎప్పటి వరకు పేమెంట్ చేశారన్న వివరాలను అందించాలని సూచించారు. పాఠశాలలో పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం, డైనింగ్ హాల్ సరిగా శుభ్రం చేయకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్, అక్కడ మంటలు చెలరేగిన ప్రాంతాన్ని 24 గంటల్లో వాటర్ ట్యాంకర్ల సహాయంతో పూర్తిగా ఆర్పివేయాలని ఆదేశించారు. సెగ్రిగేషన్ ప్రాంతంలో ఉన్న లెగసీ వ్యర్థాలను 48 గంటల్లో పూర్తిగా తరలించి ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయాలని సూచించారు. డంపింగ్ యార్డ్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అక్రమంగా చెత్త వేయకుండా 24 గంటల పర్యవేక్షణ ఉండేలా ఒక కార్మికుడిని నియమించాలని ఆదేశించారు. అలాగే వ్యర్థాలను సేకరించే మున్సిపల్ ఆటోలు, ప్రైవేట్ వాహనాల ద్వారా చెత్తను ఎక్కడ ప్రాసెస్ చేస్తున్నారు, ఎక్కడికి తరలిస్తున్నారు అనే అంశంపై స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయా అంశాలపై వెంటనే చర్యలు తీసుకొని యాక్షన్ టేకన్ రిపోర్ట్‌ను సమర్పించాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భనలో కలెక్టర్ వెంట మున్సిపల్ చైర్ పర్సన్ సుమలత, మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ లకు సన్మానం





## సంగారెడ్డి గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో సన్మానం

### ముఖ్యఅతిథిగా టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్ :

సంగారెడ్డి పట్టణంలోని మహబూబ్ సాగర్ కట్ట గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు గుర్రం ఝాన్సీ, మీదొడ్డి మనిషా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ఈసారి పులపారక సంఘంలో చదువుకున్న యువత ఎక్కువగా ఉంది అన్నారు. జగ్గారెడ్డి ఇచ్చిన మాట ప్రకారం కూన సంతోష్ ను చైర్మన్ చేశారని అన్నారు. మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ గంగపుత్రుడు చైర్మన్ అవ్వడం మన అదృష్టం అన్నారు. పదవి ఇచ్చిన జగ్గారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కూన సంతోష్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఇచ్చి పదవిని ప్రజలకు అందుబాటులో ఉండి సేవాభావంతో పనిచేస్తానని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీహరి, యువత రాష్ట్ర అధ్యక్షుడు అశోక్, సంగారెడ్డి గంగపుత్ర సంఘం అధ్యక్షుడు సత్తయ్య, కార్యదర్శి కిషన్, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు నాగేష్, కార్యదర్శి చిదంబర సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల నియోజకవర్గ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

అధ్యక్షులుగా పాస్టర్ వి. తిమోతి, ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ ఈ. రవి నియామకం..

పాల్గొన్న జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్..

కోరుట్ల ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :



జనరల్ సెక్రటరీ ఈ. రవి..



అధ్యక్షులు పాస్టర్ వి. తిమోతి..

కోరుట్ల పట్టణంలోని జీసస్ సీయోను ప్రార్థన మందిరములో సోమవారం జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బడుగు లాజరస్ అధ్యక్షతన కోరుట్ల నియోజకవర్గం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా పాస్టర్ విరిగిరాల చంద్ర నీలయ్య (తిమోతి), ఉపాధ్యక్షులుగా పాస్టర్ బైరి యెషయా, జనరల్ సెక్రటరీగా పాస్టర్ ఈరెల్లి రవి, జాయింట్ సెక్రటరీగా పాస్టర్ పల్లికొండ ఇమ్మానుయేల్, కోశాధికారిగా పాస్టర్ పల్లికొండ గిద్యోను, సహ కోశాధికారిగా పాస్టర్ ముడుసుల రాజ నర్సయ్య పంతులు (అహరోను), ఆర్గనైజింగ్ సెక్రటరీగా జయరాజ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా చింతల యిర్మీయా, బర్నాబాని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఎలగందుల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ దూలూరి ప్రసాద్, పాస్టర్ తుడుముల అనిల్ కుమార్, కమిటీ సభ్యులు, పాస్టర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.



# జాతీయ మార్షల్ ఆర్ట్స్ పోటీలో ఇద్దరు సోదరుల ప్రతిభ

పటాన్చెరు, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :






తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు లోని మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్లో జరిగిన 1వ నేషనల్ ఆల్ స్టైల్స్ మార్షల్ ఆర్ట్స్ ఓపెన్ చాంపియన్ షిప్ ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలను లక్ష్యం షోటోకాన్ కరాటే అకాడమీ నిర్వాహకులు ఎస్ అనిల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశం నలుమూలల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొని తమ కరాటే ప్రతిభను ప్రదర్శించారు. ముత్తంగి మున్సిపల్ పరిధిలోని పోచారం మహీధర లక్సూరియా నివాసితులైన ఇద్దరు సోదరులు ఈ పోటీల్లో విశేష ప్రతిభ కనబర్చి అందరి ప్రశంసలు అందుకున్నారు.ఎస్ సాత్విక్ (9) ఏపీఆర్ నగర్‌లోని ఒరిజిన్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో 4వ తరగతి చదువుతున్నాడు. ఇతడు వెపన్ కటా ఈవెంట్లో బంగారు పతకం, స్పారింగ్ ఈవెంట్లో మరో బంగారు పతకం సాధించి ద్విగుణ విజయం సాధించాడు. అతని తమ్ముడు ఎస్ రిత్విక్ (8) అదే పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నాడు. ఇతడు స్పారింగ్ ఈవెంట్లో కాంస్య పతకం సాధించాడు. ఈ విజయాన్ని పురస్కరించుకుని ఒరిజిన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ కవిత రాయ్ విద్యార్థులను అభినందించి వారి ప్రతిభను ప్రశంసించారు. ప్రస్తుతం ఈ ఇద్దరు విద్యార్థులు వాంకన్ కరాటే డో ఫెడరేషన్ ఇంటర్నేషనల్స్‌కు చెందిన ఎస్ నరేంద్ర వద్ద కరాటే శిక్షణ పొందుతున్నారు.

# వేం నరేందర్ రెడ్డి, మంత్రి తుమ్మలను కలిసిన కన్నాపూర్ సర్పంచ్

జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

జగిత్యాల రూరల్ మండలం కన్నపూర్ గ్రామ సర్పంచ్ పొట్టవత్తిని సతీష్ సోమవారం హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తో కలిసి రాజ్యసభ సభ్యులైన వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుని మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా కన్నాపూర్ గ్రామ అభివృద్ధికి నిధుల కోసం మంజూరూ చేయాలని సర్పంచ్ కోరడం జరిగింది.



# సీఎస్సార్ నిధులతో పోలీసులకు నిఘా కెమెరాల అందజేత

**ఆర్సీపురం, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్సార్) కార్యక్రమంలో భాగంగా పారగాన్ పాలిమర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆర్సీ పురం ప్రాంతంలో ప్రజా భద్రతను పెంపొందించేందుకు రెండు (పీటీజెడ్ (పాన్–టిల్ట్–జూమ్) నిఘా కెమెరాలను ఆర్సీ పురం పోలీస్ స్టేషన్‌కు అందజేసింది. ఈ కెమెరాల అప్పగింత కార్యక్రమం సోమవారం పారగాన్ పాలిమర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాంగణంలో జరిగింది. మొత్తం సుమారు రూ.1,15,000 వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ 360 డిగ్రీల పీటీజెడ్ నిఘా కెమెరాలను కీలక ప్రాంతాల్లో ఏర్పాటు చేసి భద్రతను బలోపేతం చేయడంతో పాటు చట్టవిరుద్ధ కార్యకలాపాలను నివారించేందుకు వినియోగించనున్నారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు సీఎస్సార్ కార్యక్రమం కింద సంస్థ చేపట్టిన చొరవను అభినందించారు. ప్రజా భద్రతను పెంపొందించేందుకు సహకరించిన సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.కెమెరాల ఏర్పాటు కోసం కంపెనీ యాజమాన్యంతో చర్చలు జరిపి కార్యక్రమాన్ని సమన్వయం చేసిన ఆర్సీ పురం ఎస్హెచ్వో డాక్టర్ జి జగన్నాథ్, అడ్మిన్ ఎస్సై కె రామక్రిష్ణ, సీసీటీవీ కానిస్టేబుల్ షకీల్‌ను ఉన్నతాధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ శ్రీజిత్ పీఎం, హెచ్ఆర్ మేనేజర్ అనురాధతో పాటు పారగాన్ పాలిమర్ ప్రొడక్ట్స్ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ శాఖ తరఫున ఎస్హెచ్ఓ డాక్టర్ జి జగన్నాథ్, అడ్మిన్ అండ్ సెక్టార్ ఎస్సై కె రామక్రిష్ణ, సీసీటీవీ కానిస్టేబుల్ షకీల్ హాజరై నిఘా కెమెరాలను స్వీకరించారు.




# రామంచ పాఠశాలలో మహిళా దినోత్సవం

**చిన్నకోడూరు, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

చిన్నకోడూరు మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులు సునీత, అబేద బేగం, నాగమణి, స్వరూప లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైవి సురేష్ కుమార్, ఉపాధ్యాయులు వరప్రసాద్ యాదయ్యలు విద్యార్థులతో కలిసి సన్మానించారు. శాలువ కప్పి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. చిన్నప్పటి నుండి బాలికలు బాగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలను ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.



# ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాధికారులు తప్పనిసరిగా హాజరుకావాలి

## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు

## ప్రజావాణికి 41 పిర్యాదులు

**సంగారెడ్డి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులే హాజరుకావాలని, సమయపాలన పాటించాలని, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ (ఇన్‌చార్జ్) పాండు అన్నారు. జిల్లాఅధికారులు హాజరుకాకుండా వారి సహాయకులు హాజరవుతున్న విషయం గమనించామని, ఇకపై అలాంటి పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేసారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవేన్స్ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 41 పిర్యాదులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి దూర ప్రాంతాల నుంచి ప్రజావాణికి వస్తారని, వారి సమస్యలను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడమే కాకుండా, తగిన పరిష్కార మార్గాలను కూడా చూపించాలని సూచించారు. ప్రజా సమస్యలపై ఆయా శాఖల అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమాహారతి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



# మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట





## 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

## గల్ఫ్ బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

## ధర్మపురిలో ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్..

**ధర్మపురి ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

మైనార్టీల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మపురి పట్టణ కేంద్రంలోని షాదీ ఖానాలో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లీం మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. మంత్రి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తో కలిసి లబ్ధిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి, గల్ఫ్ దేశాల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా సహాయానికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని అన్నారు. జగిత్యాల



జిల్లాలో 590 మంది మహిళలు కుట్టు మిషన్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారని మంత్రి తెలిపారు. మొదటి విడతలో 590 మంది మందికి కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్నామని మిగిలిన వారికి 99 రోజుల ప్రజాపాలన – ప్రణాళికలు అందజేస్తామని తెలిపారు. జిల్లాలో మైనార్టీ రుణాల కోసం అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత శాఖ మంత్రితో మాట్లాడి రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.

### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విజయవంతం చేయాలి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యంగా పారిశుధ్యం అంశంతో పాటు పెండింగ్ ఫైళ్ల అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు మంత్రి సూచించారు. 99 రోజుల ప్రణాళికలో గ్రామ, పట్టణాలలో ఉన్న సమస్యలను పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని మంత్రి సూచించారు.

### గల్ఫ్ బాధితులకు అండగా ప్రభుత్వం

గల్ఫ్ బాధితుల కోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ఉపాధి కోసం వివిధ దేశాలకు వెళ్లి అనుకోకుండా జరిగిన ప్రమాదంలో మరణిస్తే వారి కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. గల్ఫ్ బాధితులను ఆదుకో వడానికి ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు అందజేస్తుందని మంత్రి తెలిపారు. ధర్మపురి నియోజకవర్గంలోని 15మంది గల్ఫ్ బాధితులకు రూ.75 లక్షలు అందజేస్తున్నమని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమై ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

### జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ

ప్రజాపాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కుట్టు మిషన్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జగిత్యాల జిల్లా నుండి పెద్ద సంఖ్యలో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్తున్నారాని ప్రమాదవశాత్తు అక్కడ మరణిస్తే కుటుంబం ఇబ్బందులు పడుతుందని కలెక్టర్ అన్నారు. గల్ఫ్ బాధితులకు ఆదుకోవడానికి జిల్లాలో ఇప్పటి వరకు 250 మందికి రూ. 5 లక్షలు అందజేశామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా మైనారిటీ అధికారి చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన విద్యార్థులు







## రామక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికలు 20 గోల్డ్ మెడల్స్, 22 సిల్వర్ మెడల్స్

## ప్రిన్సిపల్ ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్న విద్యార్థినిలు

## కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్

**దుబ్బాక, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

జాతీయ స్థాయి కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లా విద్యార్థులు సత్తా చాటారని యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ తెలంగాణ వ్యవస్థాపకులు కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ తెలిపారు. కిక్కెర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్ లోని కంతేడాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో మూడవ జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీలకు పలు రాష్ట్రాల నుండి సుమారు 2000 మంది విద్యార్థులు పాల్గొని కరాటే పోటీల్లో సిద్దిపేట జిల్లాకి చెందిన 65 మంది విద్యార్థులు 39 గోల్డ్ మెడల్స్, 26 సిల్వర్ మెడల్స్ సాధించారని తెలిపారు. కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ని కిక్కెర్స్ మార్షల్ ఆర్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు శాలువాతో ఛాంపియన్షిప్ కప్పుతో మాస్టర్ మెమొంటోతో అభినందించారు. సిద్దిపేట పట్టణంలోని స్ప్రింగ్ డయల్ స్కూల్ 1 గోల్డ్ మెడల్, దుబ్బాక మండలంలోని రామక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల 20 గోల్డ్ మెడల్స్, 22 సిల్వర్ మెడల్స్, దుబ్బాక మునిసిపాలిటీ పరిధిలోని లచ్చ పేట మోడల్ స్కూల్ 3 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్, దుబ్బాక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల 3 గోల్డ్ మెడల్స్,1 సిల్వర్ మెడల్, దిశా స్కూల్ 1 సిల్వర్ మెడల్, మాస్టర్ మైండ్ స్కూల్ 4 గోల్డ్ మెడల్స్, 1 సిల్వర్ మెడల్, మిరుదొడ్డిలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల 8 గోల్డ్ మెడల్స్ సాధించారని మాస్టర్ శ్రీకాంత్ వెల్లడించారు. పథకాలు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్, సురేందర్ యువ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఉపాధ్యక్షురాలు మారోజు స్నేహ, డిఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిసిడిఓ నర్మద రామక్కపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ శారద వెంకటేష్ (డిసిఓ), పిడి రాజేశ్వరి, పిటి పద్మ, లచ్చపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బుచ్చిబాబు, పిటి రవీందర్, దుబ్బాక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ స్వాతి పిటి నిషా, మిరుదొడ్డి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఎస్ఓ స్వర్ణలత, పిటి భాగ్యమ్మ, దుబ్బాక దిశా స్కూల్ ప్రిన్సిపల్ కమలాకర్, యాదగిరి, ఆనంద్, పిటి నాగేష్, నాగరాజు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 169 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ఏఓ రాజ్ కుమార్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజావాణి





## పలు సమస్యలపై వినతులు స్వీకరించిన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత..

## ప్రజావాణి ఫిర్యాదులలో 56 ఫిర్యాధులు స్వీకరణ..

జగిత్యాల జిల్లా ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్

ప్రజావాణి అర్జీలపై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత అదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అర్జీదారులతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 56 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల, మెట్ పెల్లి, ఆర్డీవోలు జీవాకర్ రెడ్డి, నరసింహా రావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వేం నరేందర్ రెడ్డికి విప్ ఆది శ్రీనివాస్ శుభాకాంక్షలు..

హైదరాబాద్, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి సోమవారం అధికారులు నియామకపత్రాన్ని అందజేసిన సందర్భంగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిల శ్రీధర్ బాబు, వాకిట శ్రీహరి, ఎమ్మెల్యేలతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా వారికి విప్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది



# దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి కృషి



## మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్

దుబ్బాక, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

దుబ్బాక మున్సిపల్ పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రధాన సమస్యలను పరిష్కరించి, పురపాలిక అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నట్టు పురపాలిక కమిషనర్ రమేష్ కుమార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం దుబ్బాక పురపాలిక సంఘం ఆధ్వర్యంలో పురపాలిక కార్యాలయం నుంచి బస్టాండ్, గాంధీ రోడ్డు, అంబేద్కర్ చౌరస్తా, శాస్త్రి విగ్రహం మీదుగా అంగడి బజార్ వరకు వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులతో 5కే రన్ పోటీని నిర్వహించి, అంగడి బజార్లో విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పురపాలికలో చేపడుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులతో పాటు సమస్యల పరిష్కారానికి, మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు పాలకవర్గం సభ్యులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు. పట్టణ ప్రజలకు తడి, పొడి, హానికర చెత్త సేకరణ, పారిశుద్ధ్య నిర్వహణపై రానున్న రోజుల్లో ప్రతి వార్డులో ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నూతన పాలకవర్గం సహాయంతో పురపాలికను అన్ని రంగాల్లో మరింత అభివృద్ధిలోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు దేవుని రాజు, చాందిమియా, తునికి సురేష్, మెరుపుల సాయి కుమార్ గౌడ్, గంభీర్ పూర్ కనకరాజు, వనం రమేష్ నాయకులు అనంతుల శ్రీనివాస్, బండి రాజు, కోటగళ్ల రాజేష్, పుర సిబ్బంది, పాఠశాల, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

### -టిఎస్యూటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మహేందర్, నాగరాజు..

### 16న జరిగే ధర్నాను విజయవంతం చేయాలిని పిలుపు..

కొడిమ్యాల, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన మూడు దశల పోరాటాల్లో భాగంగా సోమవారం కొడిమ్యాల మండలంలోని సంద్రల్లాపల్లి కేజీబివి పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి పాఠశాల స్థాయిలో మధ్యాహ్నం భోజన సమయంలో నిరసన తెలిపినట్లు టిఎస్యూటిఎఫ్ కొడిమ్యాల మండల అధ్యక్ష, కార్యదర్శులు నిశాని మహేందర్, కొత్తూరు నాగరాజులు తెలిపారు. మార్చి 16న జగిత్యాల జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు పెద్ద ఎత్తున కేజీబీవీ, యుఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ బోధన సిబ్బంది ఆర్. సుగుణ, జి. రమాదేవి,బి. సప్తరాగినీ, బి. రజినీ, జె. స్రవంతి, సిహెచ్. ధనమ్మ, జి. పద్మ, వి.లావణ్య, పి. గంగాజల, బి. లావణ్య, ఎ. దివ్య, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# పారిశుధ్య మహిళ కార్మికులకు సన్మానం

దుబ్బాక, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

దుబ్బాక పట్టణంలో మున్సిపల్ మహిళ కార్మికులకు దుబ్బాక 17 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కంచర్ల శివ కుమార్ సోమవారం సన్మానించారు. పారిశుద్ధ కార్మికులు వార్డులను శుభ్రంగా ఉంచడం వారికి అభినందనలు తెలిపారు. మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం చాలా సంతోషకరమని, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన సదస్సులు





సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సూచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హత్నూర గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల మరియు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో న్యాయ అవగాహన సదస్సులు నిర్వహించబడినవి. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి సౌజన్య మాట్లాడుతూ పిల్లలు మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండటం చాలా అవసరమని తెలిపారు. బాలలపై జరిగే లైంగిక నేరాలను అరికట్టేందుకు అమలులో ఉన్న పిఓసి ఎస్ఓ చట్టం కింద కఠినమైన శిక్షలు విధించబడుతున్నాయని వివరిం చారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్ చట్టం ద్వారా కుటుంబంలో మహిళలు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లభిస్తుందని చెప్పారు. ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ వేధింపులు, ఆన్లైన్ మోసాలు వంటి సమస్యల నుండి మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎలాంటి అన్యాయం జరిగినా మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కూడా తెలిపారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు అవసరమైనప్పుడు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయంలో ఉచిత న్యాయ సహాయం పొందవచ్చునిచెప్పారు.అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రణాళిక కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వైద్యులను కోరారు. గ్రామస్తులు కూడా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యులు, గ్రామ సర్పంచ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు మంత్రి భరోసా

మార్కాపురం,మార్చి 9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులతో మంత్రి డీఎస్బీవీ స్వామి వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడారు. పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. పరీక్షల పట్ల భయం పోగొట్టేలా విద్యార్థుల్లో ధైర్యం నింపారు. ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం సౌకర్యాలు కల్పించి ప్రోత్సహిస్తోందన్నారు. ఏపీలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు పదోతరగతి పరీక్షలు జరగనున్న సంగతి తెలిసిందే.

# నకిలీ ఆహార పదార్థాల ముఠా పట్టివేత

## కల్తీ నూనెలు, గోధుమపిండి స్వాధీనం

హైదరాబాద్,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

హైదరాబాద్ గచ్చిబౌలిలో పోలీసులు కల్తీ మాఫియా గుట్టురట్టు చేశారు. 5 వేల లీటర్ల కల్తీ వంటనూనె, 5 టన్నుల కల్తీ గోధుమ పిండి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం రూ.21 లక్షల విలువ చేసే నకిలీ పదార్థాలను సీజ్ చేశారు. గచ్చిబౌలిలోని ఓ గోదాములో కల్తీ ఆహార పదార్థాలు ఉన్నట్లు సమాచారం అందుకున్న ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించారు. నిత్యావసరాలు కల్తీ చేస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో కల్తీ నూనెలు, గోధుమ పిండి తయారీ ముఠాను గుర్తించి దాడి చేశారు. కల్తీ ఆహార పదార్థాలు తయారు చేసి మార్కెట్‌లో విక్రయిస్తున్న ముఠాను మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు పట్టుకున్నారు. మాదాపూర్ ఎస్వోటీ పోలీసులు నిర్వహించిన దాడుల్లో తండ్రీ, కొడుకులను అరెస్టు చేశారు. వట్టినగులపల్లి ఇందిరమ్మ కాలనీలోని శ్రీ జస్నాత్ ట్రేడర్స్ దుకాణంపై ఎస్వోటీ పోలీసులు సోమవారం దాడి చేశారు.గడువు ముగిసిన వివిధ కంపెనీల వంట నూనెలను సేకరించి, సోయాబీన్ నూనెతో కలిపి కల్తీ వంట నూనెను తయారు చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అలా తయారైన నూనెను వివిధ ప్రసిద్ధ బ్రాండ్ల పేర్లతో ప్యాక్ చేసి మార్కెట్‌లో అమ్ముతున్నట్లు దాడుల్లో బయటపడింది. అదే విధంగా గడువు తీరిన గోధుమ పిండిని వివిధ ప్రాంతాల నుంచి సేకరించి... 'జస్నాత్ గోల్డ్ చక్కి అట్టా' పేరుతో తిరిగి ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. రైడ్‌లో సుమారు 10 లక్షల రూపాయల విలువైన 5,026 లీటర్ల కల్తీ వంట నూనె, 3 లక్షల రూపాయల విలువైన 5,192 కిలోల గోధుమ పిండిని స్వాధీనం చేసుకున్నారు. పెయిటింగ్ మెషిన్, ఆయిల్ ఫిల్టర్ మెషిన్, గోధుమ ఫిల్టర్ మెషిన్‌తో పాటు ఇతర సామాగ్రిని కూడా సీజ్ చేశారు. స్వాధీనం చేసుకున్న మొత్తం వస్తువుల విలువ సుమారు 21 లక్షల రూపాయలుగా అంచనా వేశారు. ఈ కేసులో రాజస్థాన్‌కు చెందిన భన్వర్ రామ్ జాట్ (46), అతని కుమారుడు అశోక్ కుమార్‌లను అరెస్టు చేశారు. నిందితులను గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌కు అప్పగించారు. గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఫైర్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్

## సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం

హైదరాబాద్,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

తెలంగాణ ఫైర్, డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ శాఖ యువతను అత్యవసర సేవలు చేరుకునే ముందు ప్రథమ స్పందనకారులుగా తయారు చేయడానికి 'సివిల్ డిఫెన్స్ వాలంటీర్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ శిక్షణ కార్యక్రమం 09నుండి 15-2026 వరకు మొత్తం ఏడు రోజుల పాటు నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమాన్ని సోమవారం నాడు హైదరాబాద్‌లోని పీజీ కాలేజ్, సైఫాబాద్‌లో ౯÷ర్ సర్వీసెస్ డైరెక్టర్ జి.వి. నారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం అన్ని శాఖలకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అత్యవసర పరిస్థితులు, ముఖ్యంగా ఎయిర్ రైడ్స్, కెమికల్ దాడులు, న్యూక్లియర్ ప్రమాదాలు మరియు ఇతర విపత్తుల సమయంలో శిక్షణ పొందిన వాలంటీర్లు ప్రభుత్వ శాఖలకు సహకరించగలరని చెప్పారు. ఈ శిక్షణలో వాలంటీర్లకు రక్షణ చర్యలు, అగ్ని మాపక చర్యలు, ఫస్ట్ ఎయిడ్ చికిత్స, గుంపు నియంత్రణ మరియు సహాయక సామగ్రి పంపిణీ వంటి అంశాలలో శిక్షణ ఇవ్వబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో వాలంటీర్లు పోలీస్, ౯÷ర్ సర్వీసెస్, ఎన్‌డీఆర్ఎఫ్ మరియు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుని పనిచేస్తారు. అలాగే ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్, ఎమర్జెన్సీ మరియు సివిల్ డిఫెన్స్ డైరెక్టర్ జనరల్ విక్రమ్ సింగ్ మాన్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. శిక్షణ పొందిన వాలంటీర్లతో బలమైన కమ్యూనిటీ ఏర్పడడం అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఫ్ఓ ఎమ్‌జడ్-1 బి. సుధాకర్ రావు, ప్రిన్సిపల్ డి. కరుణ సాగర్, వైస్ ప్రిన్సిపల్ ఈ. రామా మరియు ౯÷ర్ శాఖకు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొండాపూర్‌లో టెక్కీ బలవన్మరణం

హైదరాబాద్,మార్చి 9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

హైదరాబాద్ నగరంలోని కొండాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆత్మహత్య చేసుకుంది. సుమధుర అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న యువతి ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది. మృతురాలిని కర్ణాటకకు చెందిన మనుశ్రీ(32)గా గుర్తించారు. పని ఒత్తిడి వల్లే ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. ఆదివారం రాత్రి నుంచి ఆమె ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో.. పక్క గదిలో ఉంటున్న యువతికి మృతురాలి తల్లిదండ్రులు ఫోన్ చేశారు. ఈక్రమంలో సోమవారం ఉదయం స్నేహితురాలు వచ్చి గది తలుపులు తీయడంతో మనుశ్రీ ఫ్యాన్‌కు ఉరి వేసుకొని విగతజీవిగా కనిపించింది. వెంటనే అపార్టుమెంట్ సెక్యూరిటీ సిబ్బంది గచ్చిబౌలి పోలీసులకు సమాచారం అందించారు. వారు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి

# ఏసిబి వలలో చిక్కిన పోలీసులు

## లక్ష లంచం తీసుకుంటుండగా పట్టివేత

హైదరాబాద్,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

సైబర్ క్రైం కేసులో అరెస్టు చేయకుండా ఉండడానికి ఫిర్యాదుదారుడు నుంచి లంచం తీసుకుంటూ ఇద్దరు ఆర్ఎస్సైలు ఏసీబీకి చిక్కారు.మల్కాగిజిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఎల్‌బీ నగర్ సైబర్‌క్రైం పోలీసు స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎస్సైలు ప్రమోద్ గౌడ్ , జటావత్ బాబు నాయక్ సోమవారం రూ. లక్ష లంచం తీసుకుంటుండంగా పట్టుబడ్డారు. ఎల్‌బీ నగర్ చౌరస్తాలో ఎస్సై జటావత్ బాబు ఈ డబ్బును తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ గంగసాని శ్రీధర్ ఆధ్వర్యంలో దాడుల నిర్వహించి పట్టుకున్నారు. లక్ష రూపాయల నగదును పట్టుకుని ఇద్దరిని అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. బాధ్యత గల ప్రభుత్వ ఉద్యోగులు, అధికారులు ఎవరైనా విధుల ఉల్లంఘులకు పాల్పడి లంచం డిమాండ్ చేస్తే 1064 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేయాలని ఏసీబీ శాఖ సూచించింది. సోషల్ మీడియా నంబర్ 9440446106 అనే వాట్సప్ నంబర్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని వెల్లడించింది.

# నిజామాబాదు ప్రెస్ క్లబ్ ప్రమాణస్వీకార కార్యక్రమం









ముఖ్య అతిథిగా పాల్గొన్న పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్.

నూతన కార్యవర్గానికి మహేష్ గౌడ్ శుభాకాంక్షలు..

పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు, ఎమ్మెల్యేలు, నగర మేయర్

జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ..

ఉమ్మడి నిజామాబాదు బ్యూరో, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

నిజామాబాద్ ప్రెస్ క్లబ్ నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ హాజరై నూతన కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహేష్ కుమార్ గౌడ్ ప్రజాస్వామ్య వ్యవస్థలో పాత్రికేయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రజలకు నిజాయితీగా తెలియజేసే బాధ్యత మీడియాపై ఉందని, ప్రజల సమస్యలను పాలకులకు చేరవేయడంలో జర్నలిస్టులు కీలక వంతు పోషిస్తున్నారని అన్నారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కొత్త కమిటీ జర్నలిస్టుల సంక్షేమం కోసం మరింత కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యేలు భూపతి రెడ్డి, ధన్‌పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ ఉమా రాణి, డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, నాయకులు నగేష్ రెడ్డి తదితరులు హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులు తమపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# 35 సంవత్సరాల క్రితమే ఇఫ్తార్ విందును ప్రారంభించిన కేసీఆర్





రాష్ట్రంలోని రెండవ హజ్ హౌస్ నిర్మాణం సిద్దిపేటలోనే

రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహించింది కేసీఆర్ ప్రభుత్వం

అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే బిఆర్ఎస్ ముఖ్య లక్ష్యం

మాజీ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09, మన నేషనలిస్ట్ వాయిస్ :

35 సంవత్సరాల క్రితమే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సిద్ధిపేట నియోజకవర్గంలోని చింతమడకలో ఇఫ్తార్ విందును ప్రారంభించారని మాజీ మంత్రి, డిప్యుటీ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్యే హరీష్ రావు తెలిపారు. రంజాన్ మాసం సందర్భంగా బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఎగ్బాల్ మినార్ ఈద్గా మైదానంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సిద్దిపేటలో ప్రారంభమైన ఇఫ్తార్ విందులు నేడు దేశవ్యాప్తంగా కొనసాగుతు న్నాయన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కేసిఆర్ పాలన కొనసాగించారని గుర్తు చేశారు. రాష్ట్రంలోనే హైదరాబాద్ తర్వాత మొట్టమొదటి హజ్ హౌస్ నిర్మాణం సిద్ధిపేట లోనే జరిగిందన్నారు. సిద్ధిపేట అభివృద్ధిలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో రంజాన్ పండుగ వచ్చిందంటే సదుపాయాల కోసం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం జరిగేదని అదే కేసీఆర్ సీఎం అయ్యాక సమావేశాలు నిర్వహించక ముందే పూర్తిస్థాయి సదుపాయాలను కల్పించడం జరిగిం దన్నారు. రాష్ట్రంలోనే తొలిసారిగా ఆఖరి సఫర్ అనే అంతిమా యాత్ర వాహనాన్ని సిద్ధిపేటలోనే ప్రారంభిం చుకున్నామన్నారు. ప్రతి సంవత్సరం తన సొంత డబ్బులతో పదిమంది నిరుపేద ముస్లింలకు ఉమ్ర యాత్రకు పంపిస్తున్నానన్నారు. విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమ వుతుందని ముస్లిం మైనార్టీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేకంగా గురుకులాలు ఏర్పాటు చేసి నమాజుతోపాటు ఇంగ్లీష్ మీడియంలో విద్య బోధన అందించిందన్నారు. రంజాన్ పండుగను అధికారికంగా నిర్వహించింది కేసీఆరేనని అన్నారు. నిరుపేదలు సైతం సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేకంగా రంజాన్ తోఫాను అందించామన్నారు. సిద్దిపేట 700మంది డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇచ్చామన్నారు. నిరంతరం ప్రజా సేవే తన ముఖ్య



లక్ష్యమన్నారు. మాజీ డిప్యూటీ సీఎం మహమూద్ అలీ, మస్కటి అధినేత మస్కటి అలీలు మాట్లాడుతూ హరీష్ రావు సిద్దిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శంగా నిలిపారన్నారు. ఇక్కడి ప్రజలు అన్నదమ్ముల కలిసిమెలిసి ఉంటారన్నారు.

# సృష్టికి మూలం స్త్రీ, దేవతల రూపంలో స్త్రీలను పూజిస్తున్నాం





## మగవారి కంటే ఆడవారు బలహీనులు కారు

## మహిళలకు అమ్మవారే శక్తి ప్రసాదించారు

## సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్ :



సృష్టికి మూలం స్త్రీ అని, పూర్వకాలం నుండి వివిధ దేవతల రూపంలో స్త్రీలను రకాలుగా పూజిస్తారని, మగవారి కంటే మహిళలు బలహీనులు కారని, మహిళలకు అమ్మవారే శక్తి ప్రసాదించిందని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గల జిల్లా మహిళ సమాఖ్య భవనంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకి జిల్లా కలెక్టర్ కట్టా హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి జయదేవ్ ఆర్య, జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి సువర్ణ, జిల్లా కో ఆపరేటివ్ అధికారి వరలక్ష్మి, జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి, మహిళ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సృష్టికి మూలం స్త్రీ, పూర్వ కాలం నుండి వివిధ దేవతల రూపంలో స్త్రీలను రకరకాల విధంగా పూజిస్తున్నారని, మగ వారి కంటే ఆడవాళ్ళు బలహీనులు అంటారు కానీ ఇంట్లో మగ వారు ఉద్యోగం చేస్తారని, ఇంట్లో అన్ని పనులు మహిళలే చేస్తారని, వారికి ఆ శక్తి అమ్మవారి నుండే వచ్చిందని, అమ్మవారికి శక్తి శివుడు నుండి వచ్చిందని, శివుడు శక్తి వేరు కాదని, శివుడు, అమ్మవారు ఒక్కరేనని పేర్కొన్నారు. మహిళలు ఏ రంగంలో అయినా అన్ని రకాల పనులు చేస్తారని, మహిళలు మీలో ప్రతి ఒక్కరిలో శక్తి ఉంటుందని, మీలో ఉన్న శక్తి సామర్థ్యాలను తెలుసుకోవాలని సూచించారు. ఆ శక్తిని ఏ రకంగా ఉపయోగించుకుంటాలో ఆ రంగంలో వృద్ధిలోకి వస్తారని తెలిపారు. మంచి నిర్ణల్యలు గొప్ప పనులు, మీ పిల్లలకు మంచి ఎంచుకునే మార్గమని తెలుపుతూ ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చి దిద్దాలని తెలిపారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలను మాత్రమే ఆధారపడకుండా మీరు ఒక ఎంటర్ ప్రైజెస్ గా ఎదగాలని ప్రభుత్యం ఇచ్చేవి ఏదైనా మనకు ఆ రంగంలో ఎదగడానికి మొదటి ఎంట్రీ మాత్రమే తరవాత మీ ఆలోచన క్రమశిక్షతో పనిచేయాలని తెలిపారు. నాబార్డ్, బ్యాంకింగ్, ఇతరత్ర విభాగంలో ఉన్నతంగా ఎదగడానికి పలు రకాల రుణాలు సహాయంతో ఉమ్మడిగా వృద్ధిలోకి ఎదిగే అవకాశం ఉంటుందని మరింత ఉన్నతంగా ఎదగడానికి పలు రంగాల్లో శిక్షణ కూడా తీసుకుని ఉన్నతంగా ఎదగాలని అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# సిద్దిపేట రేణుక ఎల్లమ్మ దేవాలయం గొప్ప మహిమాన్వితం





- అమ్మ దయ ఉంటే అన్నింటా మంచి జరుగుతుంది
- 50ఏళ్ల ఉత్సవాల్లో పాల్గొనడం తల్లి అనుగ్రహంతోనే
- ఆలయ నిర్వాహకుల ఐక్యత తో మరింత అభివృద్ధి చేద్దాం
- రూ.6కోట్ల తో ఏసీ గౌడ ఫంక్షన్ ఏర్పాటు చేసుకున్నాము
- ఆలయ అభివృద్ధి కి, సమాజ శ్రేయస్సు కు ఎల్లప్పుడూ నా సంపూర్ణ సహకారం ఉంటుంది
- సిద్దిపేట ఎల్లమ్మ దేవాలయ స్వర్ణోత్సవ వార్షికోత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 09,

మన నేషనలిస్ట్ వాయిస్ :

సిద్దిపేట రేణుక ఎల్లమ్మ దేవాలయ 50ఏళ్ల వార్షికోత్సవం జరుపుకోవడం అందులో నేను పాల్గొనే భాగ్యం కలగడం తల్లి అనుగ్రహమే అని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సిద్దిపేట రేణుక ఎల్లమ్మ దేవాలయ స్వర్ణోత్సవ వార్షికోత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట రేణుక ఎల్లమ్మ తల్లి దయ ఉంటే అన్నింటా మంచి జరిగినట్టే అని, తల్లి ఎంతో మహిమాన్విత అమ్మవారన్నారు. ఈ వార్షికోత్సవాల్లో పాల్గొనడం సంతోషం గా ఉందన్నారు. గౌడ సమాజం కోసం దేవాలయం ముందే రాష్ట్రం లోనే ఆదర్శంగా రూ. 6కోట్లతో ఏసీ ఫంక్షన్ హాల్ ని నిర్మిం చుకున్నామన్నారు. ఆలయ నిర్వహకుల కోరిక మేరకు ఆలయానికి ఎల్లపుడు ఏ సహాయం అయిన నేను అందించానని, భవిష్యత్ లో కూడా అభివృద్ధి కి కృషి చేస్తానని చెప్పారు. 50ఏళ్ల ఉత్సవాలు జరుపుకుంటున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు గౌడ సంఘం సభ్యులు, ఆలయ అర్చకులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# వివేకా హత్య కేసులో విచారణ

## సిబిఐ ఫైల్స్ ఇండెక్స్ కోరిన నిందితులు

కడప,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై సీబీఐ కోర్టులో సోమవారం విచారణ జరిగింది. నిందితులు సీబీఐకోసం కాకుండా, ముందుగా సిట్ దర్యాప్తు చేసిన వివరాలను అందజేయాలని న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. సీబీఐ ఇచ్చిన 13 లక్షల ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో పొందుపరిచి ఇవ్వాలని నిందితులు కోర్టును కోరారు. సీబీఐ అందజేసిన 13 లక్షల డిజిటల్ ఫైల్స్‌లో కొన్ని ఓపెన్ అవ్వలేదని కోర్టుకు నిందితుల న్యాయవాదులు తెలిపారు. అందువల్ల సీబీఐ ఇచ్చిన ఫైల్స్‌ను ఇండెక్స్ రూపంలో పొందుపరిచి అందించాలని కోరారు. నిందితుల న్యాయవాదుల అభ్యర్థనలను న్యాయస్థానం పరిశీలించింది. ఓపెన్ కాని ఫైల్స్‌ను మంగళవారం కోర్టు సమక్షంలో ఓపెన్ చేయడానికి సీబీఐను ఆదేశించింది. ఈ కారణంగా, కేసులో తదుపరి విచారణను న్యాయస్థానం నేటికి వాయిదా వేసింది.

# పోలవరం జిల్లాలో పుసంచారం

## 20 రోజులుగా స్థానికుల ఆందోళన

పోలవరం,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):

పోలవరం జిల్లాలో గత 20 రోజులుగా పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. ఈ పులి మొదట్లో పోలవరం జిల్లాలోని అడవి ప్రాంతాల్లో, రంపచోడవరం, అడ్డతీగల మండలాల పరిసరాల్లో కనిపించింది. ఆ తర్వాత కొన్ని రోజుల పాటు తూర్పు గోదావరి జిల్లాలోకి వెళ్లి, ఏలేశ్వరం మండలం పరింతడక, మర్రివీడు ప్రాంతాల్లో పశువులపై దాడులు చేసింది. అక్కడ గేదెలు, దూడలను దాడి చేసి చంపేసింది. దీంతో అటవీ అధికారులు అప్రమత్తమై, పులిని బంధించేందుకు విస్తృతంగా చర్యలు చేపట్టారు. అయితే, పులి మళ్లీ తప్పించుకుని పోలవరం జిల్లాలోనికి తిరిగి ప్రవేశించింది. ప్రస్తుతం రాజవొమ్మంగి రేంజ్ పరిధిలోని సర్రంపేట అడవి ప్రాంతంలో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో అటవీ శాఖ అధికారులు సమీప గ్రామాల ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అటవీ ప్రాంతాలకు వెళ్లవద్దని, ఒంటరిగా తిరగవద్దని సూచించారు. పశువులను అడవి ప్రదేశాలకు తీసుకెళ్లి మేపవద్దని, రాత్రి వేళల్లో బయటకు రావద్దని, పశువులను సురక్షితంగా ఉంచాలని కోరారు. పులిని సురక్షితంగా బంధించేందుకు పెద్ద ఎత్తున గాలింపు, ఆపరేషన్ చర్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల వీరభద్రపురం, కొనలోవ, గొండోలు, గవరయ్యపేట, కొట్టంపాలెం వంటి గ్రామాల పరిసరాల్లో పులి జాడలు, పాదముద్రలను అటవీశాఖ అధికారులు గుర్తించిన విషయం తెలిసిందే. యేలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతం నుంచి రాజవొమ్మంగి అటవీ ప్రాంతంలోకి పులి ప్రవేశించినట్లు ఫారెస్ట్ అధికారులు చెబుతున్నారు.

# కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాల్సిందే

## దక్షిణమధ్య రైల్వే జిఎంకు బిఆర్ఎస్ వినతి

హైదరాబాద్,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ):



బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎంపీ బొయినపల్లి వినోద్‌కుమార్ , మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌బాబు సోమవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తో సోమవారం భేటీ అయ్యారు. కాజీపేట రైల్వే డివిజన్ తో పాటు స్థానికులే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ కావాలని 40 ఏళ్ల నుంచి డిమాండ్ ఉందని, అయితే కేంద్రం పదేళ్ల క్రితం వ్యాగన్ ఫ్యాక్టరీ కోసం ప్రకటన చేసిందని తెలిపారు. స్థానిక నాయకులు ఈ ప్రాంత రైతులతో మాట్లాడి తక్కువ ధరతో భూమి ఇవ్వడానికి ఒప్పుకున్నారని వివరించారు. అయితే ఫ్యాక్టరీలో స్థానికులకు కాకుండా ప్రైవేట్ వారిచే పనులు చేస్తున్నట్టు జీఎం పేర్కొన్నారని, స్థానికులకు అవకాశమివ్వాలని కోరినట్లు వారు వెల్లడించారు. కాజీపేట రైల్వే డివిజన్ విషయం రైల్వే బోర్డు నిర్ణయం తీసుకుంటుందని జీఎం వివరించారని తెలిపారు. ఘాతూర్‌లో స్థానికులకు ఇచ్చిన విధంగా కాజీపేటలో భూములు కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాకు ఇద్దరు వ్యక్తుల బలి

మంచిర్యాల ,మార్చి9( మన నేషనలిస్ట్ వాయిస్ ): :

మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేటలో విషాదం నెలకొంది. ఇండియన్ పెట్రోల్ బంకు వద్ద సోమవారం ఉదయం విద్యుత్ షాక్‌కు గురై ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పెట్రోల్ బంక్ నుంచి ఎత్తైన ఇనుప స్టాండ్ ను తీసుకెళ్లే క్రమంలో మెయిన్ లైన్ విద్యుత్ తీగలు స్టాండ్ కు తగలడంతో ఇద్దరు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందారు. మృతులు మాదాపూర్‌కు చెందిన చల్ల లక్ష్మీనారాయణ ( 45 ), వెల్గనూర్‌కు చెందిన చందనగిరి నాగరాజు(40) గా గుర్తించారు. ఇరువురు స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ బతుకుతున్నారు. ఇద్దరి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. బంకు నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని, నష్ట పరిహారం అందించాలని కోరుతూ మృతుల కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఎస్సై తహసీనుద్దీన్ ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి వివరాలు సేకరించారు.

# టీమ్ఇండియా రికార్డుల సునామీ



అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో బ్యాడ్ సెంటిమెంటును బ్రేక్ చేసి టీమ్ఇండియా గర్జించింది. టాస్ ఎవరు గెలిస్తే వారేదే విజయం అనే మాటకు అసలైన జవాబు ఇచ్చింది. అయితే కేవలం టైటిల్ గెలవడమే కాదు, క్రికెట్ చరిత్రలో మున్నెన్నడూ లేని విధంగా రికార్డుల సునామీని సృష్టించింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు కివీస్‌ను 96 పరుగుల తేడాతో మట్టికరిపించి, తన ఆధిపత్యాన్ని చాటుకుంది. ఈ గెలుపుతో భారత్ కేవలం ఛాంపియన్‌గా నిలవడమే కాకుండా, గణాంకాల పరంగా ప్రపంచ క్రికెట్‌ను శాసించే స్థాయికి చేరుకుంది. ఒకే మ్యాచ్‌లో ఇన్ని రికార్డులు బద్దలవ్వడం అభిమానులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో తిరుగులేని బలాన్ని బయటపెట్టిన భారత్, ఈ టోర్నీ ద్వారా సాధించిన ఆ అరుదైన రికార్డులను సొంతం చేసుకుంది. ఈ టోర్నీలో టీమ్ఇండియా బ్యాటర్లు సిక్సర్లతో విరుచుకుపడ్డారు. మొత్తం టోర్నీలో భారత్ ఏకంగా 106 సిక్సర్లు బాదింది. టీ20 ప్రపంచకప్ చరిత్రలో ఒకే ఎడిషన్‌లో ఒక జట్టు ఇన్ని సిక్సర్లు బాదడం ఇదే మొదటిసారి. ఫైనల్ మ్యాచులో కూడా భారత్ దూకుడు ఏమాత్రం తగ్గలేదు. పవర్? ప్లేలోనే వికెట్ నష్టపోకుండా 92 పరుగులు చేసి వరల్డ్ కప్ చరిత్రలోనే అత్యధిక పవర్ ప్లే స్కోరును నమోదు చేసింది. ఈ అద్భుతమైన ఆరంభమే భారత్ భారీ స్కోరు సాధించడానికి బలమైన పునాది వేసింది. బ్యాటింగ్?లో భారత్ మెరుపు వేగంతో పరుగులు రాబట్టింది. కేవలం 4 ఓవర్లలోనే జట్టు యాభై పరుగుల మార్కును చేరుకుని, టీ20 వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచులలో ఫాస్టెస్ట్ ఫిఫ్టీ రికార్డును నెలకొల్పింది. అక్కడితో ఆగకుండా, కేవలం 44 బంతుల్లోనే (7.2 ఓవర్లలో) జట్టు సెంచరీ పూర్తి చేసింది. దీంతో నాకౌట్ మ్యాచులలో వేగవంతమైన వంద పరుగుల రికార్డును కూడా తన ఖాతాలో వేసుకుంది. ఈ టోర్నీలో భారత్ ఏకంగా మూడుసార్లు 250కి పైగా స్కోర్లు సాధించి, ఒకే ఎడిషన్‌లో అత్యధిక సార్లు ఈ ఘనత సాధించిన జట్టుగా నిలిచింది. ఈ వరల్డ్ కప్?లో సంజు శాంసన్ బ్యాటింగ్?లో సరికొత్త రికార్డులను సృష్టించారు. టోర్నీ మొత్తంలో 321 పరుగులు చేసి, ఒకే టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచారు. గతంలో విరాట్ కోహ్లీ పేరిట ఉన్న రికార్డును సంజు అధిగమించడం విశేషం. ఫైనల్ మ్యాచులో 89 పరుగులు చేసిన సంజు, వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలోనే అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించిన ఆటగాడిగా మార్లన్ శామ్యూల్స్ (85) రికార్డును చెరిపివేశారు. సంజుకు తోడుగా అభిషేక్ శర్మ (52), ఇషాన్ కిషన్ (54) కూడా అర్థ సెంచరీలతో కివీస్ బౌలర్లను చిత్తు చేశారు. ఫైనల్?లో న్యూజిలాండ్?పై 96 పరుగుల తేడాతో గెలిచిన భారత్, టీ20 వరల్డ్ కప్ ఫైనల్ చరిత్రలోనే పరుగుల పరంగా అతిపెద్ద విజయాన్ని నమోదు చేసింది. 256 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్, జస్ప్రీత్ బుమ్రా (4 వికెట్లు), అక్షర్ పటేల్ (3 వికెట్లు) ధాటికి 159 పరుగులకే కుప్పకూలింది. భారీ స్కోరు సాధించడమే కాకుండా, బౌలింగ్?లో కూడా కివీస్?పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి భారత్ ఏకపక్షంగా ఈ మ్యాచును గెలుచుకుంది. ఒత్తిడిలో కివీస్ బ్యాటర్లు చేతులెత్తేయడం భారత్ కు కలిసి వచ్చింది. భారత జట్టు ఈ విజయంతో తన మూడవ టీ20 ప్రపంచకప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది. ప్రపంచంలో మూడు సార్లు ఈ ఘనత సాధించిన ఏకైక జట్టుగా టీమ్ఇండియా రికార్డు సృష్టించింది. అంతేకాకుండా, 2024లో టైటిల్ గెలిచిన భారత్, ఇప్పుడు మళ్లీ గెలిచి టీ20 ప్రపంచకప్ చరిత్రలోనే వరుసగా రెండుసార్లు టైటిల్‌ను డిఫెండ్ చేసుకున్న తొలి జట్టుగా నిలిచింది. గతంలో ఏ జట్టుకూ సాధ్యం కాని ఈ అరుదైన ఫీట్‌ను సూర్య సేన సాధించి చూపింది. సొంత గడ్డపై ఆడుతూ ప్రపంచకప్ గెలిచిన మొట్టమొదటి ఆతిథ్య దేశంగా కూడా భారత్ ట్రెండ్ సెట్ చేసింది. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్‌లు, ఒక ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన భారత్ ప్రస్తుతం గోల్డెన్ ఎరాలో కొనసాగుతోంది. అహ్మదాబాద్ వేదికగా పాత గాయాలను చెరిపేస్తూ, సరికొత్త రికార్డులతో ప్రపంచ ఛాంపియన్‌గా నిలవడం భారత క్రికెట్ కు ఒక చారిత్రాత్మక విజయం. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో యువ రక్తం ఉరకలేస్తున్న టీమ్ఇండియా, భవిష్యత్తులో మరిన్ని అద్భుతాలు చేయడానికి సిద్ధంగా ఉందని చెప్పవచ్చు. ఇక 2027లో వరల్డ్ కప్ కూడా అందుకోవాలని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. మరి ఆ టోర్నీకి టీమ్?ఇండియా ఎలా సిద్ధమవుతుందో చూడాలి.

## గంభీర్ నవ్వుపై చమత్కరిస్తూ ధోనీ అభినందన


భారత క్రికెట్ అభిమానులకు ఇది డబుల్ ధమాకా. ఆదివారం జరిగిన టీ20 వరల్డ్ కప్ 2026 ఫైనల్లో న్యూజిలాండ్‌ను చిత్తు చేసి టీమిండియా విశ్వవిజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఈ చారిత్రాత్మక గెలుపు ఒక ఎత్తైతే.. టీమిండియా ఇద్దరు దిగ్గజాలు, మాజీ ఓపెనర్ గౌతమ్ గంభీర్, మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ మధ్య జరిగిన ఒక ఆసక్తికరమైన సంభాషణ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. వీరిద్దరి మధ్య పడదని, మనస్పర్థలు ఉన్నాయని గత కొన్నేళ్లుగా వస్తున్న వార్తలకు ఈ ఒక్క ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్ చెక్ పెట్టింది. భారత్ వరల్డ్ కప్ గెలవగానే ఎంఎస్ ధోనీ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా టీమిండియాకు శుభాకాంక్షలు తెలుపుతూ ఒక పోస్ట్ పెట్టాడు. అందులో ధోనీ టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ గురించి చాలా ప్రత్యేకంగా ప్రస్తావించాడు. నేరుగా పేరు చెప్పనప్పటికీ.. "కోచ్ సాబ్.. మీ ముఖం మీద నవ్వు చాలా బాగుంది. ఆ చిరునవ్వుతో కూడిన గాంభీర్యం కలయిక అద్భుతం!" అంటూ ధోనీ చమత్కరించాడు. గంభీర్ సాధారణంగా సీరియస్‌గా ఉంటాడనే విషయాన్ని ధోనీ తనదైన శైలిలో గుర్తు చేస్తూ అభినందించడం అభిమానులను ఖుషీ చేసింది. ధోనీ పెట్టిన ఈ పోస్ట్‌కు గౌతమ్ గంభీర్ వెంటనే స్పందించాడు. "నవ్వడానికి ఇంతకంటే మంచి కారణం ఏముంటుంది? మిమ్మల్ని చూడటం చాలా ఆనందంగా ఉంది!" అంటూ గంభీర్ రిప్లై ఇచ్చాడు. గంభీర్ చేసిన ఈ కామెంట్ కేవలం 3 గంటల్లోనే 60 వేలకు పైగా లైకులను సొంతం చేసుకుంది. వీరిద్దరి మధ్య ఉన్న ఈ స్వీట్ మూమెంట్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నారు. "మేము చూడాల్సింది ఇదే.. వరల్డ్ కప్ గెలుపు మాకు ఈ అద్భుతమైన క్షణాన్ని బహుమతిగా ఇచ్చింది" అంటూ నెటిజన్లు కామెంట్లతో ముంచెత్తుతున్నారు. భారత జట్టు హెడ్ కోచ్‌గా గౌతమ్ గంభీర్ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతోంది. వైట్ బాల్ క్రికెట్‌లో గంభీర్ కోచింగ్ టీమిండియాకు బాగా అ కలిసి వచ్చింది. గంభీర్ సారథ్యంలో భారత్ ఇప్పటికే 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. ఇప్పుడు తాజాగా 2026 టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను కూడా కైవసం చేసుకుని గంభీర్ తన కోచింగ్ పవర్‌ను నిరూపించుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ, గంభీర్ వ్యూహాలు వెరసి భారత్ ప్రపంచ క్రికెట్‌లో తిరుగులేని శక్తిగా వెలుగొందుతోంది.

## టీమిండియాకు ఐసీసీ భారీ క్యాష్ ప్రైజ్

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో టీమిండియా విజేగా నిలిచింది. ఆదివారం అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 255 పరుగుల భారీ స్కోర్ చేయగా.. న్యూజిలాండ్ 159 పరుగులకు ఆలౌటైంది. ఈ గెలుపుతో డిఫెండింగ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై ప్రపంచకప్ గెలిచిన టీమ్‌గా సరికొత్త చరిత్ర సృష్టించింది. టీమిండియాకు ఇది మూడో టీ20 ప్రపంచకప్ కావడం విశేషం. విశ్వవిజేతగా నిలిచిన టీమిండియాకు ఐసీసీ భారీ క్యాష్ ప్రైజ్ అందజేయనుంది. ఈ టోర్నీ కోసం ఐసీసీ మొత్తం 13.5 మిలియన్ డాలర్ల(రూ.120 కోట్ల) ప్రైజ్‌మనీ ప్రకటించింది. ఈ ప్రైజ్‌మనీని టోర్నీలో పాల్గొన్న జట్ల స్థానాల ఆధారంగా పంపిణీ చేయనున్నారు. ఛాంపియన్‌గా నిలిచిన భారత జట్టుకు ప్రైజ్‌మనీగా 3 మిలియన్ డాలర్లు(రూ.27.48 కోట్లు) దక్కనుంది. ఫైనల్లో రన్నరప్‌గా నిలిచిన న్యూజిలాండ్ జట్టుకు 1.6( రూ.14.65 కోట్లు) మిలియన్ డాలర్లు దక్కనుండగా.. సెమీ ఫైనల్‌లో ఓడిన జట్లకు 7,90,000 డాలర్ల(రూ.7.24 కోట్లు) ప్రైజ్‌మనీ లభించనుంది. సూపర్-8 చేరిన జట్లకు 380,000(రూ.3.48 కోట్లు) డాటర్లు, గ్రూప్ స్టేజ్‌లో జట్లకు 250,000(రూ.2.29 కోట్లు) ప్రైజ్‌మనీ దక్కనుంది. ఈ ప్రైజ్‌మనీ మొత్తం ఆటగాళ్లకు కాకుండా ఆయా దేశాల క్రికెట్ బోర్డుకు ఐసీసీ అందజేయనుంది. అయితే బీసీసీఐ ఈ ప్రైజ్‌మనీతో కలిపి విజేతగా నిలిచిన భారత జట్టుకు భారీ నజరానా ప్రకటించే అవకాశం ఉంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024లో విజేతగా నిలిచిన భారత జట్టుకు బీసీసీఐ ఏకంగా రూ. 125 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌ను ప్రకటించింది. ఇందులో ఆటగాళ్లకు ఒక్కొక్కరికి రూ.5 కోట్లు ఇవ్వగా.. రిజర్వ్ ప్లేయర్స్‌కు రూ. కోటి నజరానా అందజేశారు. సపోర్ట్ స్టాఫ్ కూడా సమానంగా ప్రైజ్‌మనీ ఇచ్చారు. ఈసారి కూడా అదే రీతిలో బీసీసీఐ భారీ నజరానా ప్రకటించే అవకాశం ఉంది.

## దిగ్గజాలకు ప్రపంచ కప్ విజయాన్ని అంకితం చేసిన గంభీర్

టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తర్వాత భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. టీమ్ ఇండియా వరల్డ్ కప్? విజయాన్ని ఇద్దరు క్రికెట్ దిగ్గజాలకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. మాజీ కోచ్ రాహుల్ ద్రవిడ్, బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ చేసిన సేవలే ఆ విజయానికి పునాది అని గంభీర్ పేర్కొన్నారు. గతంలో ఎదురైన విమర్శల మధ్య కూడా తనకు మద్దతుగా నిలిచిన వారికి ట్రోఫీని అంకితం చేస్తున్నానని తెలిపారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో న్యూజిలాండ్?ను 96 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయంతో భారత్ మూడు సార్లు టీ20 వరల్డ్‌కప్ గెలిచిన తొలి జట్టుగా నిలిచింది. 2007, 2024 తర్వాత 2026లో మరోసారి ట్రోఫీని దక్కించుకుని టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జట్టుగానూ చరిత్ర సృష్టించింది. అదనంగా స్వదేశంలో టైటిల్‌ను కాపాడుకున్న తొలి జట్టుగా కూడా నిలిచింది. మ్యాచ్ అనంతరం జరిగిన మీడియా సమావేశంలో గంభీర్ తనపై వచ్చిన విమర్శలకు పరోక్షంగా స్పందించారు. సోషల్ మీడియాలో విమర్శలు చేసే వారికి తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. "సోషల్ మీడియాలో ఉన్నవాళ్లకు నేను బాధ్యత వహించను. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న ఆ 30 మంది ఆటగాళ్లకు మాత్రమే నేను జవాబుదారిని. కోచ్ ఎంత మంచి వాడైనా జట్టు బాగుంటేనే అతడు మంచి కోచ్‌గా కనిపిస్తాడు. ఈ ఆటగాళ్లే నన్ను కోచ్‌గా నిలబెట్టారు" అని గంభీర్ తెలిపారు.అయితే ఈ విజయ సమయంలో కూడా తనకు ముందు పనిచేసిన కోచ్‌లను మర్చిపోలేనని గంభీర్ చెప్పారు. భారత జట్టును బలమైన స్థాయికి తీసుకువచ్చినందుకు ద్రవిడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యువ ప్రతిభను తయారు చేసే వ్యవస్థను బలపరిచినందుకు లక్ష్మణ్‌ను కూడా అభినందించారు. "ఈ ట్రోఫీని నేను రాహుల్ భాయ్, లక్ష్మణ్?కు అంకితం చేస్తున్నాను. భారత జట్టును బలమైన స్థితిలో ఉంచింది రాహుల్ భాయ్ పని. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా యువ ఆటగాళ్లకు మంచి మార్గం చూపింది లక్ష్మణ్ వ్యవస్థ" అని గంభీర్ చెప్పారు. తన కెరీర్‌లో క్లిష్ట సమయంలో మద్దతు ఇచ్చిన వారిని కూడా ఆయన గుర్తుచేశారు. ముఖ్యంగా భారత జట్టు టెస్ట్ సిరీస్‌లలో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా చేతిలో ఓటములు ఎదురైనప్పుడు తీవ్ర విమర్శలు ఎదురయ్యాయని చెప్పారు. ఆ సమయంలో బీసీసీఐ సెలెక్టర్ అజిత్ అగార్కర్ నిజాయితీగా పనిచేశారని కొనియాడారు. అలాగే ఐసీసీ ఛైర్మన్ జై షా కూడా తనకు ఫోన్ చేసి ధైర్యం చెప్పారని వెల్లడించారు. ఈ విజయానికి ప్రధాన కారణం జట్టు దూకుడు అని గంభీర్ అన్నారు. ఓటమి భయం లేకుండా ఆడటమే తమ వ్యూహమని వివరించారు. "ఓటమి భయాన్ని వదిలేయాలి. కేవలం రక్షణాత్మకంగా ఆడటం కంటే ధైర్యంగా ఆడాలి. 120 పరుగులకు ఆలౌట్ అయినా పర్వాలేదు. కానీ సెమీఫైనల్, ఫైనల్ వంటి పెద్ద మ్యాచ్‌లలో 250 పరుగులు చేసే ధైర్యం ఉండాలి" అని గంభీర్ పేర్కొన్నారు. జట్టు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నాయకత్వాన్ని కూడా గంభీర్ ప్రశంసించారు. అతను కోచ్ పనిని సులభం చేశాడని చెప్పారు. వ్యక్తిగత రికార్డుల కంటే జట్టు విజయమే ముఖ్యమని మరోసారి స్పష్టం చేశారు. "సూర్య నా పని చాలా సులభం చేశాడు. అతను ఒక నాయకుడే కాదు, జట్టుకు తండ్రిలాంటి వ్యక్తి. చాలా సంవత్సరాలుగా మనం వ్యక్తిగత మైలురాళ్లను ఎక్కువగా సెలబ్రేట్ చేశాం. కానీ అసలు లక్ష్యం ట్రోఫీలను గెలవడం కావాలి" అని గంభీర్ చెప్పారు. ఇక ఫైనల్ మ్యాచ్?లో భారత జట్టు బ్యాటింగ్‌లో దూకుడుగా ఆడింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది. ఓపెనర్ సంజూ శాంసన్ 89 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, అభిషేక్ శర్మ 52 పరుగులు, ఇషాన్ కిషన్ 54 పరుగులతో మెరిశారు. టాప్ ఆర్డర్ దూకుడుగా ఆడటంతో న్యూజిలాండ్ బౌలర్లు తీవ్ర ఒత్తిడికి గురయ్యారు. బౌలింగ్‌లో భారత్ పూర్తిగా ఆధిపత్యం చూపింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా నాలుగు ఓవర్లలో కేవలం 15 పరుగులు ఇచ్చి నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థి జట్టును కుదేలు చేశారు. స్పిన్నర్ అక్షర్ పటేల్? కూడా మూడు వికెట్లు తీసి విజయంలో కీలక పాత్ర పోషించారు. దీంతో న్యూజిలాండ్ జట్టు 159 పరుగులకు ఆలౌట్ అయింది.



## తిలక్ వర్మకు తెలంగాణ సర్కార్ బంపర్ ఆఫర్!

ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026లో టీమిండియా విజేతగా నిలిచింది. అద్వితీయమైన ప్రదర్శనతో సరికొత్త చరిత్రను లిఖించింది. డిఫెండ్ ఛాంపియన్‌గా టైటిల్ నిలబెట్టుకోవడంతో పాటు సొంతగడ్డపై టీ20 ప్రపంచకప్ గెలిచిన జట్టుగా చరిత్రకెక్కింది. అహ్మదాబాద్ వేదికగా ఆదివారం జరిగిన ఫైనల్ పోరులో బ్యాట్‌తో పరుగుల వరద పారించి, బంతితో అలవోకగా న్యూజిలాండ్‌ను పడగొట్టేసిన సూర్యకుమార్ బృందం విశ్వవిజేతగా నిలిచింది. ఈ విజయం నేపథ్యంలో భారత ఆటగాళ్లపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) కూడా మరికాసేపట్లో భారీ నజరానాను ప్రకటించనుంది. ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు, క్రికెట్ అసోసియేషన్స్ కూడా తమ ఆటగాళ్లపై కనకవర్షం కురిపించనున్నాయి. ఈ క్రమంలోనే తెలంగాణకు చెందిన స్టార్ బ్యాటర్ తిలక్ వర్మకు కూడా కాంగ్రెస్ సర్కార్ నుంచి భారీ బహుమతి లభించనున్నట్లు క్రీడా వర్గాల్లో వార్తలు షికారు చేస్తున్నాయి. హైదరాబాద్ నుంచి టీ20 ప్రపంచకప్ విజయంలో భాగమైన తిలక్ వర్మ, సిరాజ్‌లను తెలంగాణ ప్రభుత్వం ఘనంగా సన్మానించనున్నట్లు తెలుస్తోంది. సిరాజ్‌కు గతంలోనే భారీ రివార్డ్ ప్రకటించిన నేపథ్యంలో తిలక్ వర్మకు ఈ సారి భారీ నజరానాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వనున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ఈ విషయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా.. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రపంచకప్ గెలిచిన తిలక్ వర్మ, సిరాజ్ ప్రస్తుతం జట్టుతో అహ్మదాబాద్‌లోనే ఉన్నారు. ప్రధాని నరేంద్ర మోదీని భారత జట్టు కలిసే అవకాశం ఉంది. ఆ తర్వాత బీసీసీఐ నిర్వహించే విజయోత్సవ వేడుకల్లో జట్టు పాల్గొననుంది. బుధవారం లేదా గురువారం తిలక్ వర్మ, సిరాజ్ హైదరాబాద్ చేరుకునే అవకాశం ఉంది. ఈ ఇద్దరి ఛాంపియన్స్‌ను ఘనంగా స్వాగతం పలికేందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్, తెలంగాణ సర్కార్ భారీ ఏర్పాట్లు చేస్తోంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి భారీ ర్యాలీ నిర్వహించేందుకు హెచ్‌సీఏ సిద్ధమైంది. అసాధారణ ప్రదర్శనతో తెలంగాణ గర్వపడేలా చేసిన తిలక్ వర్మ, మహమ్మద్ సిరాజ్‌లను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సన్మానించే అవకాశం ఉంది. ఈ సందర్భంగానే తిలక్‌కు ప్రభుత్వ ఉద్యోగంతో పాటు క్యాష్ ప్రైజ్, ఇంటి స్థలంను బహుమతిగా అందజేయనున్నారని టాక్ వినిపిస్తోంది. ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 గెలిచిన భారత జట్టులో భాగంగా ఉన్న సిరాజ్‌కు తెలంగాణ సర్కార్ డీఎస్పీ ఉద్యోగంతో పాటు జూబ్లీహిల్స్‌లో 600 గజాల నివాస స్థలాన్ని బహుమతిగా అందజేసింది.తిలక్ వర్మకు కూడా గ్రూప్-1 ఉద్యోగంతో పాటు ఇంటి స్థలం బహుమతిగా అందజేయవచ్చని స్పోర్ట్స్ సర్కిల్స్‌లో చర్చ జరుగుతోంది. ఇదిలా ఉంటే.. భారత విజయాన్ని కొనియాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. తిలక్ వర్మను ప్రత్యేకంగా కొనియాడారు. ఆసియా కప్ 2025 ఫైనల్లో భారత విజయంలో కీలక పాత్ర పోషించిన తిలక్ వర్మ.. సీఎం రేవంత్ రెడ్డిని కలవగా ప్రత్యేకంగా అభినందించారు. ఆ సమయంలోనే తిలక్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం నజరానా ప్రకటిస్తుందని అంతా అనుకున్నారు. కానీ ప్రపంచకప్ గెలిపించాలని తిలక్‌కు సీఎం రేవంత్ రెడ్డి సూచించనట్లు తెలుస్తోంది. ఈ టోర్నీలో తిలక్ వర్మ 9 మ్యాచ్‌ల్లో 154.47 స్ట్రైక్‌రేటుతో 207 పరుగులు చేశాడు. చివర్లో బ్యాటింగ్‌కు వచ్చి విలువైన పరుగులు అందించాడు.



PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656